# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శనివారం 27, మే, 2023 16 పేజీలు




## ప్రభుత్వ సంక్షేమ ఫలాలు మారుమూల గిరిజనులకు అందించడమే కేసీఆర్ లక్ష్యం



శతాబ్దిలో అభివృద్ధి చెందని తెలంగాణ, దశాబ్దంలో అభివృద్ధెంది

టిహబ్ డయాగ్నొస్టిక్ సెంటర్ ప్రారంభోత్సవంలో మంత్రి సత్యవతి రాథోడ్






## కలెక్టర్‌సారూ...! క్రమశిక్షణ తప్పేస్తున్నారు

- మాఫియాతో జత
- జిల్లాలో అవినీతి జాతర
- గ్రామసభల వ్యవహారంలో
- టిఎస్ఎండిసి కర్రపెత్తం
- మైనింగ్ ఏడిని పక్కన పడేసారు
- కలెక్టర్ తెలియకుండానే అన్నీచేసేస్తున్నారు
- ఇసుక కాంట్రాక్టర్ల సేవలో పిఓ
- ఇసిలు లేకున్నా హడావిడిగా గ్రామభలు
- మామూళ్ళ మాటున అడ్డదారిమాయలు
- ఐఏఎస్‌లు ఉన్నా ఆగని అవినీతి




## కమ్యునిస్టుల సపోర్టు లేకుంటే బీఆర్ఎస్‌కే నష్టం

**సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు**



## సీసీ రోడ్డు పక్కనే బోరు సెప్టిక్ ట్యాంక్ నిర్మాణం



ఎల్కతుర్తి పభాతవార్త: మండల పరిధలోని దామేర గ్రామములో కొత్తగా నిర్మిస్తున్న ఇండ్లకు పర్మిషన్ వెంట వెంటనే ఇవ్వడం కామన్




# కలెక్టర్‌సారూ...! క్రమశిక్షణ తప్పేస్తున్నారు

(మొదటి పేజీ తరువాయి..)

ఇసుక అక్రమాలకు అధికారులు తోడౌతున్నారు. పైసలు వస్తే చాలు కలెక్టర్‌నైనా పట్టించుకోకుండా అడ్డదారి పనులు చేసేందుకు బరితెగించే అవినీతి అధికారులు నిబంధనలకు విరుద్ధంగా చేస్తున్న వ్యవహారాలు జిల్లా కలెక్టర్ పనితీరునే ప్రశ్నించేలా చేస్తున్నాయి. ములుగు జిల్లాలో కొందరు అవినీతి అధికారులు క్రమశిక్షణ లేకుండా చేస్తున్న పనులు జిల్లాను అవినీతికి కేరాఫ్‌అడ్రస్‌గా చేస్తున్న పరిస్థితినెలకొంది. ఇసుక రీచ్‌ల వ్యవహారంలో ఇక్కడ చోటుచేసుకుంటున్న అక్రమాలు ఉన్నతస్థాయి అధికారుల పనితీరును తప్పుపట్టేలా ఉంటున్నాయి.

ప్రభాతవార్త ప్రతినిధి/ములుగు

ములుగు జిల్లాలో తాజాగా జరుగుతున్న ఇసుక గ్రామసభల వ్యవహారంలో భారీగా అక్రమాలు చోటుచేసుకున్నాయి. పూర్తిస్థాయిలో నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్న ఈ వ్యవహారాల్లో టిఎస్ఎండిసి కర్రపెత్తనం చేయడం పెద్దదుమారాన్నే రేపుతోంది. ఇక్కడ టిఎస్ఎండిసి అధికారులు సాక్షాత్తూ జిల్లా కలెక్టర్, మైనింగ్‌శాఖ ఏడిని సైతం పక్కన బెట్టి సొంత పెత్తనాలు చేసారనే ఆరోపణలు ఉన్నాయి. పూర్తిగా ఇసుక అనుమతులు రాకుండానే కేవలం పైసలకు కక్కుర్తి పడే కొందరు అవినీతి అధికారులు ఇష్టారాజ్యంగా గ్రామసభలను నిర్వహించేలా తీసుకున్న నిర్ణయం జిల్లా పాలనా అధికారిని సైతం విస్మరించేలా ఉందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**పద్ధతి తప్పుతున్నారు**

ఇసుక రీచ్‌లకు సంబందించి నిర్వహిస్తున్న గ్రామసభల విషయంలో అవినీతి అధికారులు పద్ధతులు తప్పుతున్నారు. నిజానికి ఇసుకరీచ్‌లకు పర్యావరణ అనుమతులు వచ్చిన తర్వాత పూర్తిస్థాయి ఉత్తర్వుల వివరాలను టిఎస్ఎండిసి అధికారులు సంబందిత మైనింగ్ శాఖకు పంపిన తర్వాత మైనింగ్‌ఏడి రీచ్‌లను టిఎస్ఎండిసి కి కేటాయిస్తూ అగ్రిమెంట్లు చేయాల్సి ఉంటోంది. అయితే రీచ్‌లకు సంబందించిన గ్రామసభల నిర్వహణల విషయంలో టిఎస్ఎండిసిలోని ఓ అవినీతి అధికారి పైసల కక్కుర్తిలో పడి కలెక్టర్ మైనింగ్ ఏడిల ప్రమేయాన్ని సైతం విస్మరించారు. ఇసుక బినామీలతో కుదుర్చుకున్న లోపాయికారి ఆర్థికపరమైన ఒప్పందాల నేపధ్యంలో వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో గ్రామసభలను నిబంధనలకు విరుద్ధంగా నిర్వహించేలా నిర్ణయం తీసుకొని ఆదివాసీ గ్రామాల్లో గిరిజనుల మధ్యచిచ్చు పెడుతున్న పరిస్థితిని తెచ్చారు. జిల్లా ఇసుక కమిటీ చైర్మన్ అయిన కలెక్టర్, కన్వీనర్‌గా వ్యవహరించే మైనింగ్ ఏడిలు ఇసుక కమిటీలో చర్చించిన అనంతరమే మైనింగ్‌శాఖ ఏడి గ్రామసభలకోసం ఐటిడిఏ పిఒకు లేఖ రాసిన తర్వాత గ్రామసభలు నిర్వహించాల్సి ఉంటోంది. కానీ ప్రస్తుతం అందుకు విరుద్ధంగా జరిగిన జరగబోతున్న ఇసుక గ్రామసభలు టిఎస్ఎండిసిలోని అవినీతి అధికారి సొంత పెత్తనంతోనే జరుగుతున్నాయనే విమర్శలు ఉన్నాయి. ఇంత జరుగుతున్నా అటు కలెక్టర్ ఇటు మైనింగ్ పిఒలు ప్రేక్షకపాత్ర పోషించడం వెనక ఆంతర్యమేమిటనే ప్రశ్నలు ఇక్కడ వ్యక్తమౌతున్నాయి. కాగా ఇసుక గ్రామసభల వ్యవహారంలో జరుగుతున్న అడ్డదారి తంతుపై ఇప్పటికే తుడుందెబ్బ ఆధ్వర్యంలో ఉన్నతస్థాయి అధికారులకు ఫిర్యాదులు వెళ్ళాయి. నిబందనలకు విరుద్ధంగా నిర్వహించిన, నిర్వహించబోతున్న గ్రామసభల వ్యవహారంలో ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని వాటిని రద్దుచేయని పరిస్థితి వస్తే న్యాయపోరాటం చేసేదిశగా గిరిజన నేతలు రంగంసిద్ధం చేస్తున్నారు. అదే జరిగితే ములుగుజిల్లా అధికారులు అవినీతి వ్యవహారాలు మరోసారి న్యాయస్థానానికి చేరుకునే అవకాశం ఉంటోంది.

## జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలన్నదే

# సీఎం కేసీఆర్ సంకల్పం

**ఇళ్ల పట్టాల పంపిణీ అనంతరం కేసీఆర్‌ని కలిపే బాధ్యత మాదే**

**ఏ సమస్య వచ్చినా జర్నలిస్టులకు అండగా ఉంటా**

**టియుడబ్ల్యూజే అభినందన సభలో ఎంపి వద్దిరాజు రవిచంద్ర**



ఖమ్మం, మే 26, ప్రభాతవార్త:

రాష్ట్రంలో సుమారు 14 వేల మంది జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలన్నదే ముఖ్యమంత్రి కేసీఆర్ సంకల్పమని ముఖ్య మంత్రి కేసీఆర్ సంకల్పమని ఖమ్మం రాజ్య సభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అన్నారు. రాజ్య సభ సభ్యునిగా ఏడాది పూర్తి చేసుకున్న సందరనంగా తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఎంపి వద్దిరాజు రవిచంద్ర నివాసం వద్ద ఏర్పాటు చేసిన జర్నలిస్టుల ఆత్మీయ అభినందన సభలో ఎంపి వద్దిరాజు రవిచంద్ర ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఖమ్మంలో జనవరి 18న బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ బహిరంగ సభ ఒక ప్రభంజనం అని ఆ సభల ముఖ్యమంత్రి కేసీఆర్ ఖమ్మం జర్నలిస్టులకుఈ వరాలు కురిపిస్తూ ఇళ్ల స్థలాలు కేటాయిస్తున్నట్లు ప్రకటించడం, వాటికి సంబంధించిన విధి విధానాలు అమలు జరుగుతున్నాయన్నారు. త్వరలోనే ఖమ్మంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల పట్టాలు పంపిణీ జరుగుతుందని తెలిపారు. జిల్లా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఇతర ప్రజా ప్రతినిధులతో కలిసి ఖమ్మం జర్నలిస్టులందరినీ హైదరాబాదు తీసుకెళ్లి మాట్లాడించి కృతజ్ఞతలు తెలియజేసే బాధ్యత తాము తీసుకుంటున్నట్లు తెలిపారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇప్పించే అంశంలో ముఖ్యమంత్రి కేసీఆర్‌కు, మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, ఎంపి జోగినపల్లి సంతోష్ కుమార్‌లను కలిసి జర్నలిస్టుల సమస్యల పరిష్కారమై వారి దృష్టికి తీసుకెళ్తానని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ మాట ఇవ్వారంటే అవి పరిష్కారమవుతాయన్నారు. జర్నలిస్టులకు ఏ సమస్య వచ్చినా ఎల్ల వేళలా అండగా ఉంటానని, జర్నలిస్టులు లేనిదే ఒక రాజకీయ నాయకుడిగా ఎ దిగే పరిస్థితిలేదని, నేను ఈ స్థాయికి రావడానికి కారణం సామాజిక సేవ కార్యక్రమాలతో పాటు జర్నలిస్టుల సహకారమే నని అన్నారు. అనంతరం టియుడబ్ల్యూజే (టిజెఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినా రాయణ మాట్లాడుతూ జర్నలిస్టులకు ఏ సమ స్య వచ్చినా నేనున్నానని ఎంపి వద్దిరాజు రవి చంద్ర ముందుకు వచ్చి అనేక సందర్భాల్లో జర్న లిస్టులను ఆదుకున్న మనసున్న మారాజు అని కొనియాడారు. కరోనా విపత్కర పరిస్థితులలో సైతం జర్నలిస్టులందరికీ నెలకు సరిపడా నిత్యవసర సరుకులు అందజేసి ఆర్థికంగా సాయం చేశారని అన్నారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు ఎంపి వద్దిరాజు రవిచంద్రను పూలమాలలు వేసి ఘనంగా శాలువాతో సత్కరి చారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు టియు డబ్ల్యూజే (టిజెఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి, యూనియన్ జాతీయ కౌన్సిల్ సభ్యులు వెన్నబోయిన సాంబశివరావు, జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, ప్రశాంత్‌రెడ్డి, టిఎస్. చక్రవర్తి, టెంజు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వి. రామకృష్ణ, శెట్టి రజనీకాంత్, వనం నాగయ్య, విజేత, రాజేంద్ర ప్రసాద్, టెంజు జిల్లా సహాయ కార్యదర్శి జానీ పాషా, ప్రెస్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గుద్దేటి రామేష్‌బాబు, కొరకొప్పుల రాంబాబు, నగర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు యలమందల జగదీష్, కరీష అశోక్, వీడియో జర్నలిస్టు అధ్యక్షులు నాగరాజు, ఫోటో జర్నలిస్టు అక్రిడేషన్ కమిటీ సభ్యులు సాక్షి రాజు, నగర ప్రధాన కార్యదర్శి అమరవపు కోటేశ్వరరావు, మహిళా ప్రతినిధులు వంగూరి ఈశ్వరి, రోజ్, భారతి, సంతోష్, ముత్యాల కోటేశ్వరరావు, బి. కుమార్; మోహన్, కృష్ణారావు, ఖాశీం, అంతోటి శ్రీనివాస్, వేణు, యాదగిరి, వేల్పుల నాగేశ్వరరావు, పురుషోత్తం, సంపత్, ఉపేందర్, అర్కే, శ్రీనివాస్, జీవన్‌రెడ్డి, శరత్ తదితరులు పాల్గొన్నారు.

## మా ఇంటి బిడ్డ అంటున్న తూర్పు ప్రజలే నా కుటుంబం

**రాజకీయంగా ఊపిరి పోసిన కార్యకర్తలకు అండగా ఉంటా**

**నాజీవితం కేసిఆర్ కోసం బిఆర్ఎస్ జెండా కోసమే**

**ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్**

**ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్సీలు**

ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:

వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 40, 41, 42వ డివిజన్లలో వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆధ్వర్యంలో కార్పొరేటర్లు మరుపల్ల రవి, పోశాల పద్మ, గుండు చందన అధ్యక్షతన ఆత్మీయ సమ్మేళనంలో భాగంగా శుక్రవారం మహంకాళి దేవాలయ ప్రాంగణం వేదికగా ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా మాజీ మంత్రులు ప్రస్తుత ఎమ్మెల్సీలు బస్వరాజు సారయ్య, కడియం శ్రీహరి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలలో నిరుపేదలైన కార్యకర్తలకు మొదటి ప్రాధాన్యత కలిపిస్తామని తెలంగాణ రాష్ట్రం సాధించిన మొదటి సారి ఎన్నికల్లో 63 సీట్లు సాధించాం, తరువాత 88, ఈ సారి 100 స్థానాలకు పైగా గెలుస్తామని అన్ని డివిజన్లలో భారీ మెజారిటీ ఇచ్చి కేసిఆర్‌కు తూర్పు నియోజకవర్గాన్ని బహుమతిగా ఇద్దామన్నారు. ప్రభుత్వ పథకాలు డబల్ బెడ్ రూమ్స్, గృహలక్ష్మి ద్వారా 3 లక్షలు, దళితబందు ఇతర పథకాలన్ని పారదర్శకంగా పేద ప్రజలకు అందస్తున్నామని గతంలో కాంగ్రెస్ ఇండ్ల కోసం 75వేలు అట్లా ఇచ్చి అందులో ఎన్నో ఫైరవీలు చేసి సగం వేళ్లే మింగేవాళ్లని అలాగే ఆసరా, ఒంటరి మహిళలకు 2016 రూపాయలు పెన్షన్, వికలాంగులకు 3016 అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కేసిఆర్ అన్నారు. ఈ నియోజకవర్గంలో సిఎంఆర్ఎస్, లెటర్ ఆఫ్ క్రెడిట్ ద్వారా కోట్ల రూపాయలు వైద్యం చేయించుకోలేని పేదలకు అందించామని రాష్ట్రంలో రైతులకు బ్రహ్మాండమైన పథకాలు అమలు చేస్తున్న కేసిఆర్ ఈ నగరంలో కిలో వరంగల్ దేశాయిపేట, ఉర్సులో రైతులు ఉన్నారు. వారికి రైతుబంధు, రైతుబీమా అందిస్తూ బాసటగా నిలుస్తున్నారు. ఆనాడు తెలంగాణ తెచ్చుడో కేసిఆర్ సచ్చుడో అనే నినాదంతో కేసిఆర్ కష్టపడి పోరాడి ఆ పోరాట పటిమను అంది పుచ్చుకొని ఉద్యమం చేసి తెలంగాణ సాధించుకున్నామని అన్నారు. గతంలో కార్మికులకు ద్రోహం చేసే విధంగా కాంగ్రెస్ పార్టీ ఆజాంజాహి మిల్లును అమ్ముకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుపేదల కోసం కేసిఆర్ మెగా టెక్స్‌టైల్ పార్కు ఏర్పాటు చేసి ప్రజలకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారని ఇప్పటికే రెండు కంపెనీలు నడుస్తున్నాయని కుటుంబాలు ఆర్థికాభివృద్ధి చెందడానికి ఆ లక్ష్యంతో పని చేస్తున్నామని ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా... మిలో ఒకడిగా పని చేస్తూ మీకు చేదోడు వాదోడుగా ఉంటూ మీ ఇంటి బిడ్డగా ఆదరిస్తున్న మీదకు ధన్యవాదాలు తెలియజేశారు. అంతేకాకుండా జీవో 58, 59 నిరుపేద గుడిసేవాసులకు పట్టాలు అందిస్తున్నామని నాపై చాలా మందికి కడుపు మంటతో ఉన్నారని చిన్న వయసులో ఇంత ఎత్తుకు ఎదిగి ప్రజలకు అద్భుత సేవ చేస్తే ఓర్వలేక కొదరు దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేకనే ఇతర పార్టీ నాయకులు చిల్లర ఆరోపణలు చేస్తున్నారని వారిని తిప్పి కొట్టే బాధ్యత మనదేనని ప్రజలు చైతన్యవంతులుగా మారి మన పార్టీకి మరిన్ని విజయాలు సాధించే విధంగా సిద్ధం కావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, చైర్మన్లు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## మంత్రి అజయ్‌కు, సీఎం కేసీఆర్‌కు, అధికారులకు కృతజ్ఞతలు

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త :

ఖమ్మం జర్నలిస్టుల 20 ఏళ్ల కలను సహకారం చేసిన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, జిల్లా కలెక్టర్ విపి గౌతమ్, అదనపు కలెక్టర్ ఎన్.మధుసూదన్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులకు టియుడబ్ల్యూజే ఐజేయు జర్నలిస్టు యూనియన్ ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపింది. ఇళ్ల స్థలాల కోసం కృషి చేసిన మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, జర్నలిస్టుల పట్ల ఉన్న అభిమానం ఆత్మీయుతను చాటుకున్నారని, తమ యూనియన్‌తో ఎంతో అనుబంధంగా ఉంటారని, యూనియన్ చేసిన ఎన్నో పోరాటాల ఫలితంగా తమకు ఇచ్చిన మాటను మంత్రి పువ్వాడ నిలబెట్టుకున్నారని యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కే.రామనారాయణ, జిల్లా యూనిమయన్ అధ్యక్ష, కార్యదర్శులు వనం వెంకటేశ్వర్లు, ఏనుగు వెంకటేశ్వర్‌రావు, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష, కార్యదర్శులు ఆవుల శ్రీనివాస్, కనకం సైదులు, ఖమ్మం నగర అధ్యక్ష కార్యదర్శులు మైస పాపారావు, చెరుకుపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ మనసున్న మహారాజుగా, జర్నలిస్టుల పక్షపాతిగా నిరూపించుకున్నారని పేర్కొన్నారు. మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌కి జర్నలిస్ట్ యూనియన్ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యేగా ఆనాడు జర్నలిస్టులకు ఇచ్చిన మాటకు కట్టుబడి, మంత్రిగా నేడు మనసుపెట్టి, మాట నిలబెట్టుకుని జర్నలిస్టుల 20 ఏళ్ల నాటి కలను నెరవేరుస్తున్న మంత్రి పువ్వాడ అజయ్ చరితార్థులుగా అభివర్ణించారు. తెలంగాణ ఉద్యమ నేత సీఎం కేసీఆర్‌ను ఒప్పించి, ఖమ్మంలో జరిగిన బీఆర్ఎస్ జాతీయ పార్టీ ఆవిర్భావ తొలి సభలో ఖమ్మం నూతన కలెక్టరేట్ భవన ప్రారంభం సందర్భంలో నలుగురు సీఎంల సమక్షంలో ప్రకటించేట్లు చేశారని అన్నారు. ఖమ్మంలో పైలు కదిలిం, హైదరాబాద్‌లో ఆమోదింపజేసి, క్యాబినెట్‌లో 23 ఎకరాల స్థలాన్ని కేటాయింపజేసి జీవో రూపంలో కార్యాచరణ చేసి కేసీఆర్ ఖమ్మం జర్నలిస్టు హైసింగ్ సొసైటీకి స్థలం కేటాయింప చేసిన మంత్రి అజయ్‌కి ఖమ్మం జర్నలిస్టులు ఎంతో రుణపడి ఉంటారని తెలిపారు. ఒకేసారి వందలాది మంది జర్నలిస్టు కుటుంబాలకు భరోసా కలిగిం, వెలుగులు నింపిన మంత్రి పువ్వాడ అజయ్‌కి, వారికి ఆ అవకాశం కలిగించిన సీఎం కేసీఆర్‌కు, సహకరించిన మంత్రి హరీష్‌రావుకి, ఇతర ప్రజాప్రతినిధులకు, సెక్రటేరియట్, సిసిఎల్ఏ, ఇరిగేషన్ అధికారులకు, ఖమ్మం జిల్లా రెవెన్యూ అధికారులకు టీయూడబ్ల్యూజే(ఐజేయు) జర్నలిస్ట్ యూనియన్ మనపస్ఫూర్తిగా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతుందని అన్నారు.

# రెండు బైకులు ఢీ ఇద్దరు మృతి



**భీమదేవరపల్లి ప్రభాతవార్త మే 26:**
రెండు బైకులు డి కొట్టుకుని ఇద్దరు యువకులు మృతి చెందారు. స్థానిక ఎల్కతుర్తి సీఐ ప్రవీణ్ తెలిపిన వివరాల ప్రకారం మాణిక్య పూర్ నుండి హుజురాబాద్ కి వెళ్లే ప్రధాన రహదారిపై రెండు ద్విచక్ర వాహనదారులు అయినా గాంధీ నగర్ గ్రామానికి చెందిన తాల్లపల్లి నిరంజన్ (35) గట్ల నర్సింగాపూర్ గ్రామానికి చెందిన గట్టు గోపి (30) ఎదురెదురుగా ఢీకొని గా తలకు తీవ్ర గాయాలు కాగా అక్కడికక్కడే మృతి చెందారు. ఒక వ్యక్తికి తీవ్ర గాయాలతో ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నా మని తెలిపారు.

# 15లీటర్ల గుడుంబా పట్టివేత



**గార్ల, మే26 ప్రభాతవార్త:**
గుడుంబా స్థావరంపై పోలీసులు దాఢిచేసి 15లీటర్ల గుడుంబా, 100లీటర్ల బెల్లంపానకం పట్టుకున్న సంఘటన శుక్రవారం అంజ నాపురం గ్రామంలో జరిగింది. ఎస్సై బాణోత్ వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధి పెద్దకిష్టాపురం పంచాయితీ అంజనా పురం గ్రామంలో గుగులోత్ రాములు ప్రభుత్వ నిషేదిత గుడుంబాను తయారు చేస్తున్న స్థావరంపై పోలీస్ సిబ్బందితో దాఢిచేసి 15లీటర్ల గుడుంబా, 100లీటర్ల బెల్లం పానకంను పట్టుకోవడం జరిగిందని పెర్కో న్నారు. సంబందిత వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. ఈకార్యక్రమంలో పోలీస్‌సిబ్బంది శ్రీనివాస్, సీరాజ్‌పాష, రామ నర్సయ్య, రాము, తదితరులు న్నారు.

# నేరాలు-దారుణాలు



## ఎనిమిది క్వింటాళ్ల నల్లబెల్లం పట్టివేత



**గూడూరు, మే 26, ప్రభాతవార్త**
మండలంలోని కొల్లాపురం, బయ్యారం మండలం ఉప్పలపాడు గ్రామాలలో శుక్రవారం నిర్వహించిన దాడుల్లో 8 క్వింటాళ్ల నల్లబెల్లం, 50 కేజీల పటిక పట్టుకొని ముగ్గురు వ్యక్తులపై కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ రాణాప్రతాప్ తెలిపారు. కొల్లాపురం గ్రామంలో నల్లబెల్లం అక్రమ వ్యాపారం జరుగుతున్నట్లు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు దాడులు నిర్వహించగా గ్రామానికి చెందిన బలుగురి అశోక్ ఇంట్లో అక్రమంగా నిల్వ చేసిన 2 క్వింటాళ్ల బెల్లం, 20 కేజీల పటిక పట్టుకొవడం జరిగిందని, అశోక్‌ను విచారించగా అతను ఇచ్చిన సమాచారం మేరకు బయ్యారం మండలం ఉప్పలపాడు గ్రామంలోని బానోతు లింగన్న ఇంట్లో నిల్వ చేసి ఉంచిన 6 క్వింటాళ్ల బెల్లం, 30 కేజీల పటిక పట్టుకోవడం జరిగిందన్నారు. ఈమేరకు కొల్లాపురం గ్రామానికి చెందిన అశోక్, ఉప్పలపాడు గ్రామానికి చెందిన లింగన్నలతో పాటు వీరికి బీదర్ నుండి బెల్లం రవాణాకు సహకరిస్తున్న జమాండ్లపల్లి గ్రామానికి చెందిన మహేష్‌పై కూడా కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## అదృశ్యమైన తల్లికూతుళ్లు పోలీసులకు ఫిర్యాదు

**నల్లబెల్లి, మే 26, ప్రభాతవార్త**



చికిత్స కోసం ఇంటి నుండి ఓ తల్లి కూతురు ఆసుపత్రికి వెళుతానని చెప్పి అదృశ్యమైన సంఘటన మండలంలోని లెంకాలపల్లి గ్రామంలో గురువారం రాత్రి చోటుచేసుకుంది. బాదితురాలు భర్త, పోలీసుల కథనం ప్రకారం మండలంలోని లెంకాలపల్లి గ్రామానికి చెందిన నానబోయిన కిరణ్‌కుమార్ భార్య పావని అలియాస్ రజిని తన ఏడాదిన్నర కూతురుతో ఈ నెల 24వ తేదిన మండల కేంద్రానికి చేరుకొని అక్కడి నుండి ములుగు జిల్లా కేంద్రంలో ఆసుపత్రిలో చికిత్స చేయించుకునేందుకు వెళుతున్నానని చెప్పి ఆరోజు తెల్లవారు సైతం ఇంటికి రాకుండా ఉండటంతో బందువుల ఇండ్లలో వాకుబు చేసిన భర్త కిరణ్‌కుమార్ ఫలితం లేకపోవడంతో తన భార్య కూతురు అదృశ్యమైందని గురువారం రాత్రి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్ఐ. నగేష్ పేర్కొన్నారు.

## ఫీలింగ్ స్టేషన్ నిర్మాణ పనుల శంకుస్థాపన చేసిన మంత్రి సత్యవతి

**వాజేడు ప్రభాతవార్త:**
మండలంలోని పూసుర్‌లో శుక్రవారం జడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్, ట్రైకార్ చైర్మన్ రాంచంద్రు నాయక్, రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ వాల్య నాయక్, ఐటీడీఏ పీవో అంకిత్, ఎస్పీ గౌస్ ఆలం, జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇలా త్రిపాఠి, జెడ్పి వైస్ చైర్మన్ బడే నాగజ్యోతిలతో కలిసి ఫీలింగ్ స్టేషన్ నిర్మాణ పనుల శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ పోరిక గోవిందనాయక్, జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు పళ్ళ బుచ్చయ్య, డిఆర్‌ఓకే రమాదేవి, జడ్పిటిసిలు తల్లడి పుష్పలత, పాయం రమణ, మండల ప్రత్యేక అధికారి డిసిఓ సర్దార్ సింగ్, తహసిల్దార్ సయ్యద్ సర్వర్, ఎంపీడీఓ విజయ సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## భూక్య రమణానాయక్ కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి



**ములుగు, మే 24, ప్రభాతవార్త :**
మండలంలోని జవహర్ నగర్ గ్రామానికి చెందిన భూక్య లాల్, జవహర్ తల్లింద్రులు భూక్య రమణా నాయక్, భూక్య రుక్మాబాయ్‌లు అనారోగ్యంతో ఇటీవల మరణించారు. విషయం తెలుసుకున్న మంత్రి సత్యవతి రాథోడ్, జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్, ట్రైకార్ చైర్మన్, జీసీసీ చైర్మన్ వాల్యా నాయక్, మాజీ ఎంపీ అజ్మీర సీతారాం నాయక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్‌లు గ్రామానికి చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మోకు దెబ్బ రమేష్‌గౌడ్



**నర్సంపేట, మే 26, ప్రభాతవార్త**
నర్సంపేట పట్టణానికి చెందిన విశ్రాంతి పీఈటీ గండి నర్సయ్యగౌడ్ సతీమణి సంధ్యారాణి అనారోగ్యంతో మృతిచెందగా ఆమె అంతక్రియలు శుక్రవారం జరిగాయి. కి.సంధ్యారాణి అంతక్రియలకు గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల రమేష్‌గౌడ్ హాజరై పరామర్శించారు. అలాగే ఖానాపురం మండల కేంద్రంలో పోలీస్ బ్రదర్స్‌గా పేరు గాంచిన మేరుగు శ్రీనివాస్‌గౌడ్, శోభన్‌గౌడ్, రవిగౌడ్, నాగరాజుగౌడ్‌ల మాతృమూర్తి లక్ష్మి ఇటీవల మృతి చెందగా లక్ష్మి స్వగృహంలో ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ గోపాల జిల్లా ప్రధాన కార్యదర్శి డా.బొమ్మెర కుమారస్వామిగౌడ్, అసోసియేట్ అధ్యక్షులు రామగోని సుధాకర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి మండ శ్యామ్‌గౌడన, గోడిశాల సూరజ్‌గౌడ్, మల్లికార్జున్‌గౌడ్, మేరుగు గంగాధర్‌గౌడ్, గండి లింగయ్యగౌడ్, వల్లుల రవీందర్‌గౌడ్, ముంజ అశోక్‌గౌడ్, జూలూరి పురుషోత్తంగౌడ్, సట్ల బాబురావుగౌడ్, డా.పుల్లూరి శ్రీనివాస్‌గౌడ్, పంజాల సుదర్శన్‌గౌడ్, పుల్లూరి స్వామిగౌడ్, గండి యాదగిరిగౌడ్, గండి సంతోష్‌గౌడ్, తాళ్లపెల్లి చంద్రమౌళిగౌడ్, వేముల రవిగౌడ్, గుండెబోయిన ఎల్లాగౌడ్, రవిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మహానాడుకు తరలి వెళ్లాలి

### టిడిపి జిల్లా ఇంచార్జీ ఏర్ల వెంకన్న



**ములుగు, మే 26, ప్రభాతవార్త :**
ఆంధ్రప్రదేశలోని రాజమండ్రిలో ఈ నెల 27, 28 వ తేదీలలో నిర్వహించే మినీ మహానాడుకు ములుగు జిల్లా నుంచి కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో తరలివెళ్లాలని టిడిపి ములుగు జిల్లా ఇంచార్జీ ఏర్ల వెంకన్న పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేశ్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ హాజరుకానున్నారని ఆయన తెలిపారు. మహానాడు స్ఫూర్తితో వచ్చే అసెంబ్లీ ఎన్నికలో తెలంగాణ రాష్ట్రంలో టిడిపి జెండా ఎగురవేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో ములుగు జిల్లా టిడిపి మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎం.ఏ సలీం, టిడిపి ములుగు పట్టణ అధ్యక్షులు ఎమ్ డ. అఖీల్ హైమద్ తదితరులు పాల్గొన్నారు.

## సంద బాబుకు ఉపాధ్యాయుల ఆర్థిక సహాయం

**ములుగు, మే 26, ప్రభాతవార్త :**



తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న సీనియర్ జర్నలిస్టు, తాడ్వాయి మండల ఐఈఆర్పీ సంద బాబుకు తాడ్వాయి ఎంఈఓ యాప సాంబయ్య ఆధ్వర్యంలో మండల ఉపాధ్యాయ బృందం రూ. 31,401 లు అందజేశారు. అనారోగ్యంతో ములుగు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న ఆయనను పరామర్శించి వైద్య ఖర్చుల కోసం ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు అల్లెం భాస్కర్, బాబురావు, నారాయణ రావు, చంద్రమౌళి, పాపారావు, నరేంద్ర కుమార్, పెనక వెంకటేశ్వర్లు, కొత్త రవీందర్, వెంకన్న, సీఆర్పీలు కళ్యాణి, రవికుమార్, ఎంఐఎస్ కో ఆర్డినేటర్ నీలం బాబు, కంప్యూటర్ ఆపరేటర్ కోగిల సారయ్యలతో పాటు ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# సబ్బండ వర్గాలకు సంక్షేమ పథకాలు




**-స్వపరిపాలనలో సుభిక్ష పాలన**
**-ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి**
**-బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి**

**మొగుళ్లపల్లి, మే 26, ప్రభాతవార్త**

సబ్బండ వర్గాలకు సంక్షేమ పథకాలు అందిస్తూ స్వరాష్ట్ర కాంక్షలను నెరవేరుస్తూ సుపరిపాలన అందిస్తున్నా గొప్ప నాయకుడు, ముఖ్యమంత్రి కేసిఆర్ అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతితో సమావేశంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..మండలంలో వేల కోట్లతో రెండు దఫాలుగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. మారుమూల గ్రామాలకు లింక్ రోడ్డు వేయడం జరిగిందని, పరకాల నుండి మండలకేంద్రానికి డబుల్ రోడ్డు నిర్మించడం జరిగిందని తెలిపారు. నీటి వనరులను చేపట్టాలనే ఉద్దేశ్యంతో చెక్ డ్యాములు నిర్మించడం జరిగిందని పేర్కొన్నారు. నాడు రైతు వ్యవసాయం చేయాలంటే నీళ్ల లేక సరైన సమయంలో కరెంటు లేక నిర్ణీత సమయంలో ఎరువులు అందక ఎన్నో కష్టాలు పడ్డ రోజుల నుంచి 24గంటల నాణ్యమైన విద్యుత్, ఎండల్లో కూడా మత్తల్లు పడేలా చెరువులు ఉన్నాయనీ, రైతులకు రైతు భీమా, రైతు బంధు అందిస్తూ దేశంలో ఎక్కడా లేని విధంగా దళిత సోదరుల కుటుంబాల్లో ఒక నూతన అధ్యాయాన్ని చుట్టి దళితబంధు పథకం ద్వారా వారి కుటుంబాల్లో కొత్త వెలుగులు ప్రభుత్వం నింపిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రతి ఇంటి గడపకు కేసిఆర్ సంక్షేమ పథకం అందని ఇల్లు లేదని చెప్పడంతో అతిశయోక్తి లేదన్నారు. పార్టీలో పాత, కొత్త అనే వర్గం ఏనాడు రాదని, గడిచిన ప్రతి ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ ఇచ్చిన మండలం అని అన్నారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ జోరుక సదయ్య, ఎంపిపి యార సుజాత-సంజీవ రెడ్డి, పిఏసిఎస్ ఛైర్మన్ సంపెల్లి నర్సింగ రావు, వైస్ ఎంపిపి పోలీనేని రాజేశ్వరరావు, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు చదువు అన్నారెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటీసీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ పంట కోసం దరఖాస్తుల ఆహ్వానం

**మహముత్తారం, మే 26, ప్రభాతవార్త**

బోర్‌వెల్ సదుపాయం ఉండి నీరు ఇంకే స్వభావం గల నేల ఉండి ఆయిల్ పామ్ పంట సాగుకు ఆసక్తి ఉన్న రైతులు గ్రామానికి దగ్గరలోని రైతు వేదికలో ఏఈఓకు జూన్ 5వ తేది లోపు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి కె.సతీష్ శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. ముందుగా దరఖాస్తు ఇచ్చిన వారికి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. ఇప్పటి వరకు మండలంలో 35మంది రైతులు 107ఎకరాల్లో పంట సాగు చేస్తున్నట్లు తెలిపారు. ఆయిల్ పామ్ పంట సాగు కొరకు దరఖాస్తు చేసుకున్న రైతులకు ఎస్సీ, ఎస్టీ రైతులకు 100% సబ్సిడీ, ఐదు ఎకరాల లోపు ఉన్న రైతులకు 90% సబ్సిడీ, ఐదు ఎకరాల పైన ఉన్న రైతులకు 80%సబ్సిడీపై డ్రిప్ పరికరాలు, రూ.12వేల విలువ గల మొక్కలను 90%సబ్సిడీపై 1,140రూపాయలకే ఒక ఎకరానికి ఇవ్వబడునని తెలిపారు. పంట యజమాన్యం, అంతర పంటల సాగు కొరకు ఎకరానికి రూ.4200చొప్పున నాలుగు సంవత్సరాలు రూ.16,800ఇవ్వబడునని తెలిపారు. కావున అవకాశం ఉండి ఆసక్తి ఉన్న రైతులు వెంటనే గ్రామ ఏఈఓలను సంప్రదించి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయాధికారి సతీష్ తెలిపారు.

# గ్రామ పంచాయతీ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

**-సర్పంచ్, కార్యదర్శులకు వినతిపత్రం అందజేత**



**మల్హర్‌రావు, మే 26, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పంచాయతీలో పని చేస్తున్న గ్రామ పంచాయతీ వర్కర్లు, కారోబర్, బిల్ కలెక్టర్‌లు, స్వీపర్స్, ఎలక్ట్రీషియన్స్, వాటర్‌మెన్, డ్రైవర్‌లతో పాటు తదితరుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర జేఏసీ కమిటీ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా దశలవారీ పోరాటాలలో భాగంగా శుక్రవారం మండల కేంద్రమైన తాడిచర్ల పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ సుంకరి సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శులకు పంచాయతీ వర్కర్లు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. పంచాయతీలో పని చేస్తున్న సిబ్బంది మొత్తాన్ని పర్మినెంటు చేయాలని కోరారు. పిఆర్సీలో నిర్ణయించిన మినిమమ్ బేసిక్‌ను వేతనంగా చెల్లించాలని ఈలోపుగా జీఓ60 ప్రకారం స్వీపర్లకు రూ.15,600, బిల్ కలెక్టర్, కారోబర్‌లకు రూ.19,500, కంప్యూటర్ ఆపరేటర్‌లకు రూ.22,750 వేతనంగా నిర్ణయించాలన్నారు. పంచాయతీ సిబ్బంది వేతనాల కోసం ప్రత్యేక గ్రాంటును కేటాయించి ఆందులో నుండే వేతనాలు చెల్లించాలని కోరారు. అలాగే మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని జీఓ51ని సవరించాలని కారోబర్, బిల్ కలెక్టర్‌లకు స్పెషల్ స్టేటస్ కల్పించి పంచాయతీ అసిస్టెంట్లుగా నామకరణం చేయాలని పిఎఫ్, ఈఎస్ఐ ప్రమాద భీమా సౌకర్యం, 8గంటల పని దినాన్ని అమలు చేసి ఆదివారం, పండుగ సెలవులు, జాతీయ, అంతర్జాతీయ సెలవు దినాలను అమలు చేయాలనే పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కారోబర్ ఎండి అజ్మత్ అలీ, పంప్ ఆపరేటర్ రామిడి శ్రీనివాస్, జి.సాగర్, జి.రమేష్, రాజయ్య, ఓదేలు, గట్టయ్య, సమ్మక్క, ఓదెమ్మ, డి.సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

# ఎరుకల సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక చేయూత

**కాటారం, మే 26, ప్రభాతవార్త**



కాటారం మండలకేంద్రానికి చెందిన పల్లకొండ సుమలత-సమ్మయ్య అనే భార్యభర్తలు అనారోగ్య కారణాలతో మరణించారు. వారికి ఇద్దరు పిల్లలు అనాథలైనట్లు తెలిపారు. దీంతో వారి విద్యకు, మౌళిక సదుపాయాలకు ఎరుకల సంఘం ఆధ్వర్యంలో భరోసా కల్పించడం జరిగిందని తెలంగాణ ఎరుకల సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు కేతిరి రాజు తెలిపారు. మరణించిన సుమలత-సమ్మయ్యల ఆత్మశాంతి చేకూరాలని ఆర్థిక సాయంగా రూ.2వేలను తెలంగాణ ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షుడు కేతిరి రాజు ఆధ్వర్యంలో అందజేశారు. ఈకార్యక్రమంలో వారితో పాటు కాటారం మండల అధ్యక్షుడు కేతిరి సదయ్య, ప్రధాన కార్యదర్శి పులిచేరి సంపత్, ఉపాధ్యక్షుడు దుద్యాల రాయమల్లు, కోశాధికారి దిగిజాల రాజయ్య, కార్యదర్శి శీలం దుర్గారావు, ప్రచార కార్యకర్త పాలకొండ సమ్మయ్య, దిగ్యాల రాజు, కుర్ర సమ్మయ్య, రాజబాబు తదితరులు పాల్గొన్నారు.






# పాలిసెట్ ఫలితాల్లో సత్తా చాటిన ఆకాష్

**-రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంకు సాధించిన గంగారం వాసి**


**కాటారం, మే 26, ప్రభాతవార్త**

పాలిసెట్ ఫలితాల్లో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని గంగారం గ్రామానికి చెందిన చీర్ల ఆకాష్ అనే విద్యార్థి రాష్ట్ర స్థాయిలో యంబిఐపిసి విభాగంలో 120మార్కులకు గాను 116మార్కులతో మొదటి ర్యాంకు సాధించి శభాష్ అని నిరూపించుకున్నారు. ఆకాష్ రాష్ట్ర స్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించడంతో జిల్లా, మండలంతో పాటు గంగారం గ్రామానికి మంచి పేరు తీసుకువచ్చినట్లు పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆకాష్‌ను పలువురు ఆకాష్‌ను అభినందిస్తున్నారు.

# ప్రమాదవశాత్తు వరి పంట దగ్ధం

**-చేతికి వచ్చే పంట బూడిదగా మారిన రైతుల దుస్థితి**

**మల్హర్‌రావు, మే 26, ప్రభాతవార్త**



మండలంలోని ఎడ్లపల్లి గ్రామ శివారులోని వరి పంట పొలాల్లో శుక్రవారం మధ్యాహ్నం ప్రమాదవశాత్తు మంటలు చెలరేగి కోత దశకు వచ్చిన వరిపంట సుమారు పది ఎకరాల వరి పొలాలతో పాటు మేల్ ఫీమెల్ ధాన్యం కుప్పలకు నిప్పు అంటుకొని రంగు సంపత్, కామ వెంకటేష్, మంథిని సారయ్య, తోట రమేష్‌లకు చెందిన సీడ్ ధాన్యం కాలిపోయినట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి సాగు చేసిన పంట కళ్ల ముందే కాలి బూడిద కావడంతో రైతులు కన్నీరు మున్నీరయ్యారు. చేతికి వచ్చిన పంట పూర్తిగా కాలిపోవడంతో తీవ్రంగా నష్టపోయామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం బాధిత రైతులను ఆదుకోవాలని పలువురు రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఉపాధి పనులను పరిశీలించిన ఎంపిడిఓ



**మల్హర్‌రావు, మే 26, ప్రభాతవార్త**

మండలంలోని మల్లారం గ్రామంలో ఉపాధి హామీలో భాగంగా జరుగుతున్న పనులైన ఖండిత కందకాల పనులను శుక్రవారం ఎంపిడిఓ నర్సింహమూర్తి పరిశీలించారు. కొలతల ప్రకారం పని చేస్తేనే రూ.272కూలీ చెల్లించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం మల్లారం గ్రామంలోని నర్సరీ, మల్టీ లేయర్ రెవెన్యూ ప్లాంటేషన్‌ను సంప్రదించి ఉదయం, సాయంత్రం మొక్కలకు నీరందించి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. వారివెంట ఏపిఓ గిరి హరీష్, ఫీల్డ్ అసిస్టెంట్ సుమలత పాల్గొన్నారు.

# మైనర్లకు మద్యం అమ్మకాలు

**-ఇష్టారాజ్యంగా పర్మిట్**
**-రూములు, రోడ్డుపైనే**
**వాహనాల పార్కింగ్**
**-ఇబ్బందులు పడుతున్న**
**ప్రయాణికులు వాహనదారులు**



పర్వతగిరి, మే 26, ప్రభాతవార్త

వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని పర్వతగిరి, అన్నారం, చింతనెకొనంకడ, ఏనుగల్లు గ్రామాల్లో ఉన్న ఆరు మద్యం షాపులు యజమానులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి మైనర్లని చూడకుండా చిన్న పిల్లలకే మద్యం అమ్మకాలు చేపడుతున్నారు. ఇంత జరుగుతున్నా ఎక్సైజ్ పోలీస్ శాఖ వారు ఏమాత్రం పట్టనట్లు వ్యవమరిన్తున్నారని ఆయా గ్రామాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏనుగల్లులోని లక్ష్మి నృసింహ వైన్స్‌లో శుక్ర వారం మైనర్లకు మద్యం అమ్మడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా మద్యం సరఫరా చేస్తున్నారు. అంతేకాక మద్యం షాపుల ముందు మందుబాబులు ఇష్టారాజ్యాంగా వాహనాలు నిలవడంతో అటువైపు వెల్లే ప్రయాణికులు వాహనదారులు ఇబ్బందులు పడుతూ యాక్సిడెంట్లకు గురైన సందర్భాలు సైతం ఉన్నాయి. షాపు పక్కనే కొద్ది స్థలంలో పర్మిట్ రూమ్ ఉండాల్సి ఉండగా వారి ఇష్ట రాజ్యాంగా పర్మిట్ రూములు నిర్వహిస్తూ ప్రజలను ఇబ్బందులు పెడుతున్నారని ఆయా గ్రామాల స్థానికులు విచారం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఎక్సైజ్ పోలీసుల శాఖ వారు సంబంధిత షాపు యజమానులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# ప్రారంభమైన ఆదివాసీ యువజన క్రీడా ఉత్సవాలు



భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

ఆధార్ సొసైటీ ఆధ్వర్యంలో భద్రాచలం జూనియర్ కళాశాల మైదానంలో మూడు రోజులపాటు అనగా 26,27,28 తేదీలలో ఆదివాసీ యువజన క్రీడా ఉత్సవాలు మొదలయ్యాయి. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి ఆదివాసీ స్పోర్ట్స్ ఫౌండేషన్, ఆధార్ సొసైటీ నిర్వహణలో వివిధ మండలాల నుండి ఆదివాసీ క్రీడాకారులు కబడ్డీ, వాలీబాల్, రన్నింగ్, విలువిద్య, వ్యాయామ క్రీడలు జూనియర్, సీనియర్, మహిళల విభాగంలో సుమారు 1500 మంది క్రీడారులు మూడు రోజులపాటు ఈ క్రీడలలో పాల్గొంటారని ఆదివాసీ స్పోర్ట్స్ ఫౌండేషన్ తరపున మడివి లక్ష్మణరావు, వర్ష నాగేశ్వరరావు జాతీయ విలువిద్య క్రీడాకారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి ఈ కార్యక్రమాలు నిర్వహించడం కోసం శిక్షకులు స్వచ్ఛందంగా తరలివచ్చి సుమారు 2000 మందితో జరిగే ఈ కార్యక్రమాలలో నిర్వహణ చేయడం జరుగుతుంది. శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిధులుగా ఆధార్ సొసైటీ సమన్వయ నాయకులు పొడియం బాలరాజు, పెండగట్ల కృష్ణయ్య, పోలబోయిన వెంకటేశ్వరరావు, వర్స లక్ష్మణ్, ప్రొఫెసర్ డాక్టర్ సిడం కిషోర్, భద్రాచలం స్థానిక ఆదివాసీ డాక్టర్ తెల్లం వెంకటరావు, మాజీ శాసనసభ్యురాలు కుంజా సత్యవతి, ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కల్లూరు జయబాబు, భద్రాద్రి ఆదివాసీ సమితి నాయకులు పునేం కృష్ణదొర, రవివర్మ పాయం, నిర్వహణ కోచ్‌లు హరికృష్ణ బట్ట, కృష్ణరావు, వెంకటేశ్వర్లు, ఇతర ఫిజికల్ డైరెక్టర్ బృందం, ఆదివాసీ సంఘాల నాయకులు, ఆదివాసీ మహిళా చైతన్య శక్తి నాయకురాలు పాల్గొన్నారు. అన్ని క్రీడల నిర్వహణ బృందం కోండ్రు వీరాస్వామి, కాన్నారాజు సోయం, వీసాల కృష్ణయ్య, ఉమాదేవి, సుధారాణి, వర్ష వసంతరావు, చింపిరయ్యా తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోండి

**-కర్నాటి కృష్ణ**

ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త :

ఖమ్మం 41వ డివిజన్ నందు రెడే యూస్ రీఓస్ రీసైకిల్ (ఆర్ఆర్ఆర్) సెంటర్‌ను డివిజన్ కార్పొరేటర్ కర్నాటి క్రిష్ణ ప్రారంభించారు. డివిజన్‌లోని ప్లాస్టిక్, ఇండ్లలో ఉన్న పనికిరాని పాత ప్లాస్టిక్ ఇతర పనికిరాని చెత్త నివారణ కోసం డివిజన్ మహిళలు స్వయంగా ఈ ఆర్ఆర్ఆర్ సెంటర్‌కు అందించి ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకుని ఆరోగ్యం కాపాడుకొనుటకు ఈ ఆర్ఆర్ఆర్ సెంటర్ చాలా ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా సీవో రోజా, నగర దీపిక మల్లిక, డివిజన్ జవాన్ సంపత్, డివిజన్ మహిళలు, రెహనా,మణి, రమాదేవీ, పర్వీన్, గోరీబీ, కిషోర్, శంకర్, రమణ, తదితరులు పాల్గొన్నారు.

# చదువులలో మరింత రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

**-తహసిల్దార్ భరణిబాబు**



చర్ల, ప్రభాతవార్త :

విద్యా, ఉద్యోగ రంగాల్లో ఉన్నత స్థాయికి చేరుకుని ఏజెన్సీ ప్రాంతానికి మంచిపేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని తహసిల్దార్ భరణిబాబు అన్నారు. ఈ ఏడాది 10వ తరగతి ఇంటర్ మీడియట్‌లో ప్రభుత్వ పాఠశాలలో చదివి అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎస్కే చారిటీ ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కారాలను అందించారు. శుక్రవారం చారిటీ అధ్యక్షులు షేక్ షాజహాన్ అధ్యక్షతన స్థానిక శ్రీనివాస కళ్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ ప్రాంతం నుండి ఎంతోమంది ఉన్నత చదువులు చదివి వివిద కొలువుల్లో మంచి ఉద్యోగాలు సాధించారని వారిని స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని అన్నారు. ఎంపీపీ కోదండ రామయ్య జడ్పీటీసీ ఇర్పా శాంత చారిటీ అధ్యక్షులు షాజహాన్ తదితరులు ప్రసంగించారు. మొత్తం 53 మంది విద్యార్థులు సుమారు రూ. 2లక్షల నగదు పురస్కారాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవీంద్రప్రసాద్, ఎంపీటీసీ మడకం పద్మ, దొడ్డి తాతారావు, చారిటీ సభ్యులు అల్బర్‌షా, రషీద్, తదితరులు పాల్గొన్నారు.






# మిల్లర్ల ఇష్టారాజ్యంతో ధాన్యపు లారీని తిరిగి కొనుగోలు సెంటర్ పంపించిన మిల్లర్లు

**-పట్టించుకోని అధికారులు**

పర్వతగిరి, మే 26, ప్రభాతవార్త

పర్వతగిరి మండలం, నారాయణపురం గ్రామంలో 666 బస్తాల ధాన్యాన్ని లారీలలో ఎగుమతి చేసి మిల్లుకు తరళించగా, సుమారు వారం రోజులు గడిచినా దిగుమతి చేసుకోకుండా తిరిగి ధాన్యాన్ని యధావిధిగా కొనుగోలు సెంటర్‌కు పంపీయడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. రవాణా ఖర్చులు కూడా రైతుల మీద వేయడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి ధాన్యాన్ని కొనుగోలు చేసి, రైతులు నష్టపోకుండా చూడాలని నారాయణపురం గ్రామ రైతులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

# బాధిత కుటుంబానికి మిత్రుల ఆర్థిక సహాయం

రాయపర్తి, మే 26, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1998-99వ సంవత్సరంలో పది పూర్తిచేకున్న స్నేహితులు తన చిన్ననాటి స్నేహితురాలైన పర్వీన్‌బేగం తండ్రి మృతిచెందాడన్న విషయం తెలుసుకొని, బాదితురాలును పరామర్శించి 10500 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ పరామర్శలో మహ్మద్ అప్సర్‌పాషా, కుంట ప్రభాకర్, మహ్మద్ రఫీ, చిన్నాల రాజు, మచ్చ శివరాజు, సోడేపు శ్రీనివాస్, మహమ్మద్ మన్సూర్, మహబూబ్‌పాషా, రహీమున్నీసా, నుస్రత్ జహాన్, గూడ రాజు, ఎర్ర లింగయ్య, మోడ బాబు, బీరెల్లి బాబు తదితరులు ఉన్నారు.

# ప్రతిభ కనబర్చిన క్రీడాకారులకు సన్మానం

రాయపర్తి, మే 26, ప్రభాతవార్త



రాయపర్తి మండలానికి చెందిన క్రీడాకారులు జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయి ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఎంపిపి జినుగు అనిమిరెడ్డి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా స్థాయిలో సీటీ గ్రౌండ్‌లో పీఈటీ పీ.సమ్మయ్య పర్యవేక్షణలో వాలిబాల్ ఆర్.శ్యామ్‌ప్రసాద్, కబడ్డీ పీ.యాకయ్య, కబడ్డీ ఈ.లకృతి, ఖోఖో బీ.నరేష్ జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయికి ఎంపిక కాగా వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, తహసీల్దార్ కుసుమ సత్యనారాయణ, ఎంపిడివో జి.కిషన్, ఎస్ఐ బండారి రాజు, ఏపివో దొనికెల కుమార్, సర్పంచ్‌లు సూదుల దేవేందర్, చిన్నాల వనజ, లక్ష్మి, నారాయణలు పాల్గొన్నారు.

# అన్నదాతలను పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం

-ప్రకటనలకే పరిమితం

-అమలు మాత్రం శూన్యం

-మాజీ ఎమ్మెల్యే రేవూరి

**నల్లబెల్లి, మే 26, ప్రభాతవార్త**

రైతు ప్రభుత్వం అని చెప్పుకుంటూ అన్నదాతలను పట్టించుకోకుండా పండించిన పంటను కొనుగోలు చేసే విషయంలో జాప్యం చేస్తూ గొప్ప ప్రకటణలు చేస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వం ఫలితం మాత్రం శూన్యంగానే కనిపిస్తుందని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే బిజెపి రాష్ట్ర నాయకుడు రేవూరి ప్రకాష్‌రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంతో పాటు మేడపల్లి గ్రామంలో ఐకేపి, ప్రాథమిక వ్యవసాయ సహకారం సంఘం కొనుగోలు కేంద్రాన్ని రేవూరి బృంద శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరుకాలం కష్టపడి అన్నదాతలు పండించిన వరి ధాన్యం, మొక్కజిన్నలను గత 15 20 రోజులకు ముందు కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చినప్పటిని ధాన్యం



కొనుగోలు విషయంలో ప్రభుత్వం జాప్యం చేయడం శోచనీయమన్నారు. ఓ వక్క వాతావరణ పరిస్థితులతో అప్పుడప్పుడు కురుస్లున్న వడగండ్ల వానతో రైతులు ఉక్కిరి బిక్కిరి అవుతుంటే పండించిన పంటను ప్రభుత్వం సకాలంలో కొనుగోలు చేయకపోవడం బాదాకరమన్నారు. ఇటీవల రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్, కొనుగోలు కేంద్రాల వద్దకు వచ్చి ప్రతి గింజను కొనుగోలు చేస్తామని గొప్పలు చెప్పడమే తప్పా ఫలితం మాత్రం శూన్యంగానే కనిపిస్తుందన్నారు. కొనుగోలు కేంద్రాలలో రెండు నుండి మూడు కిలోలు అదనంగా రైతుల వద్ద అన్యాయంగా లాక్కుంటున్నారని ఇది రైతులను మోసపుచ్చడమే అని ఆయన దుయ్యబట్టారు. ఒక పక్క గిట్టుబాటు ధర లేక అన్నదాతలు ఆవేదన చెందుతుంటే మరోపక్క కొనుగోలు కేంద్రాల్లో జాప్యం రైతన్నను ఇబ్బందికి గురి చేస్తున్నా పట్టించుకునే నాథుడు కరువయ్యాడన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించి కొనుగోలు కేంద్రానికి తెచ్చిన ధాన్యాన్ని మొక్కజొన్నను ఎలాంటి జాప్యం లేకుండా కొనుగోలు చేసే విధంగా చూడాలని దీనికి సివిల్ సప్లై, రెవిన్యూ అధికారులు స్పందించి చర్యలు తీసుకొని జిల్లా కలెక్టర్ ఎప్పటికప్పుడు అధికారులను సమన్వయం చేస్తూ రైతుల ఇబ్బందులను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో భారతీయ జనతా పార్టీ రైతులకు అండగా ఉద్యమిస్తామని ఆయన పేర్కొన్నారు. వీరి వెంట పార్టీ మండల అధ్యక్షుడు రేవూరి నర్సింహారెడ్డి, వల్లె రమేష్, పవన్, మామిండ్ల ఐలయ్య, వేముల రాజు తదితరులు ఉన్నారు.

# రైతులకు ఇచ్చిన హామీలను అమలు పరచాలి



**నర్సంపేట, మే 26, ప్రభాతవార్త**

రైతులకు ఇచ్చిన హామీలను అమలు పరచాలని తెలంగాణ రైతు సంఘం డిమాండ్ చేశారు. తెలంగాణ రైతు సంఘం నర్సంపేట మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం రామవరం గ్రామంలో రైతుల పంట రూణాలను మాఫీ చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రికి పోస్ట్ కార్డులను పంపించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో తెలంగాణ రైతు సంఘం కమిటీ సభ్యులు కొరబోయిన కుమారస్వామి మాట్లాడుతూ 2018లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలకు ముందు రాష్ట్రంలో రైతాంగానికి లక్ష రూపాయల వరకు బ్యాంకులలోని పంట రుణాలను మాఫీ చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి హామీ ఇచ్చి 4 సంవత్సరాలు కావస్తున్నప్పటికీ ఇప్పటివరకు నూటికీ 90 శాతం మంది రైతులకు అప్పులు మాఫీ కాలేదని అప్పు మాఫీ అవుతుందని ఎదురుచుస్తున్న రైతాంగానికి రాష్ట్ర ప్రభుత్వ విధానాల వల్ల నిరాశ మిగిలిందని అన్నారు. ఒకవైపు బ్యాంకులకు అప్పులు మాఫీ గాక కొత్తగా రుణాలు పొందలేక రైతాంగం తమ పంట పెట్టుబడుల కోసం ప్రైవేట్ వడ్డీ వ్యాపారుస్తుల వద్ద అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి పెట్టుబడులు పెట్టి పండిస్తే సరియైన దిగుబడులు రాక ప్రకృతి వైపరిత్యాల వల్ల పంటలు దెబ్బతిని రైతాంగం తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని అప్పులు తీర్చే దారి లేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని రైతులందరూ తమ అప్పు మాఫీ చేయాలని పోస్ట్ కార్డుల ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రికి విన్నవించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం మండల నాయకులు జినుకల చంద్రమౌళి, రైతులు మోత కరుణాకర్ రెడ్డి, బైరి రంగారెడ్డి, భూసాని లక్ష్మినారాయణ, పోసాల రాజు, కొత్తూరు మొగిళి, భూసాని నరసయ్య, జింకల రాములు, జింకల మొగిళి, బైరి సాంబరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

**చెన్నారావుపేట, మే 26, ప్రభాతవార్త**

చెన్నారావుపేట మండల కేంద్రంలోని సొసైటి ఆవరణంలో ఆరబోసిన ధాన్య రాసులను కాంగ్రెస్ మండల అధ్యక్షులు గోపాల్‌నాయక్ పరిశీలించారు. అనంతరం సీఈవో చిట్టె రవిని కలిసి గోపాల్‌నాయక్ మాట్లాడుతూ సొసైటిలో సుమారు 20 వేల బస్తాలు నిల్వ ఉన్నాయన్నారు. వాటిని వెంటనే లారీలతో తరళించి మిగిలి నిల్వ ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా అకాల వర్షానికి రైతులు చాలా నష్టపోయిన విషయం తెలిసిందే కానీ ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణిని అవలంబించి ధాన్యాన్ని కొనుగోలు చేయడం ఆలస్యం చేస్తే మళ్లీ వర్షాలు కురిసి ధాన్యం తడిస్తే రైతులు నష్టపోతే ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వస్తుందేమోనని కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రోజు నుండి త్వరగా ధాన్యాన్ని బేశరతుగా తరుగు లేకుండా కొనుగోలు చేసి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి మొగిళి వెంకట్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షులు నన్నెబోయిన రమేష్‌యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్లు సర్పంచ్‌లు, సిద్దెన రమేష్, తప్పెట రమేష్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు అమీరోద్దిన్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు



వీరన్ననాయక్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు తాళ్లపెల్లి నర్సయ్యగౌడ్, నాయకులు జోరు వీరయ్య, చెవ్వ వెంకన్న, పాపయ్యపేట కాంగ్రెస్ అధ్యక్షులు కంచ ప్రభాకర్, ఎస్టీ సెల్ మండల ఉపాధ్యక్షులు గుగులోతు నాని, యువజన కాంగ్రెస్ నాయకులు కోల విజయ్, హంస వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# మానవ మనుగడకు మొక్కలే ఆధారం

**నెక్కొండ, మే 26, ప్రభాతవార్త**

మానవ మనుగడకు మొక్కలే ప్రధానమైన ఆధారమని శ్రీవికాస్ ఒకేషనల్ కళాశాల ప్రిన్సిపాల్ తాటిపర్తి అంజన్‌రెడ్డి అనసూర్య దంపతులు అన్నారు. శుక్రవారం వారి వివాహ వార్షికోత్సవం సందర్భంగా వన ప్రేమికుడు జీవ వైవిద్య అవార్డు గ్రహిత, గ్రీన్ ఇండియా చాలెంజ్ అవార్డు గ్రహిత అంబేద్కర్ స్ఫూర్తి పురస్కార్, బయోడైవర్సిటీ అవార్డు గ్రహిత, సమ్మయ్యని వారి యొక్క సామాజిక సేవలు ఈ విధంగానే ఎల్లప్పుడూ కొనసాగించాలని కోరుకుంటూ వారిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో



తాటిపర్తి నాగప్రణవి, నాగవైష్ణవి తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన




**నర్సంపేట, మే 26, ప్రభాతవార్త**

పట్టణ కేంద్రలో ధరణి స్వచ్చంద సేవా సంస్థ చైర్మన్ కళ్లెపు శోభారాణి ఆధ్వర్యంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి డీఈఎ ఫండ్ స్కీమ్ ద్వారా స్థానిక స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆర్థిక అక్షరాస్యతపైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లీడ్ డిస్ట్రిక్ మేనేజర్ హవేలి రాజు విచ్చేసి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ అందరు ఆర్థిక అక్షరాస్యతపైన పూర్తి స్థాయిలో అవగాహన పెంచుకోవాలని సామాజిక భద్రత పథకాలైన ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధాన మంత్రి జీవనజ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, ప్రధాన మంత్రి జీవనజ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన పథకాలను బ్యాంక్ ఖాతాదారులు దీనిని వినియోగించుకోవాలని బ్యాంక్ నుండి ఋణం పొందాలంటే అందరు సరైన సిబిల్ స్కోర్‌ని కలిగి ఉండాలని సైబర్ మోసాల పట్ల ఖాతాదారులందరు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన ఖర్చులు తగ్గించుకొని అధిక మొత్తంలో డబ్బుని పొదుపు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ ఎఫ్ఎల్‌సిటి భాస్కరాచారి, యుబిఐ ఆర్‌డీవో రమ్య, ఎస్‌బిఐ నర్సంపేట బ్రాంచ్ మేనేజర్ రమేష్, డిసిసి బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ శోభన్, సంస్థ కోఆర్డినేటర్ ఈదునూరి రమేష్, టిఎల్ఎఫ్ సెక్రటరీ ఖాజాబీ, సిఎలు, మాస్ సునీత, ఈశ్రవంతి, కళాకారులు, ఎం.శ్రీశైలం, ఆర్.నరేష్, స్వయం సహాయక సంఘాల మహిళలు పాల్గొన్నారు.

## తండ్రి కోల్పోయిన నిరుపేద విద్యార్థుల చదువుల కోసం ఆర్థిక సహాయం అందించిన మెపా



**నర్సంపేట, మే 26, ప్రభాతవార్త**

ఇటీవల కాలంలో వరంగల్ జిల్లా నర్సంపేట మండలం రాజుపేట గ్రామానికి చెందిన మెండు శోభన్ ముదిరాజ్ అనారోగ్య కారణాల వలన మరణించారు. వీరికి ఇద్దరు పిల్లలు నిహారిక(4సం.), నీరాజ్(8 నెలలు) లు ఉన్నారు. విషయం తెలుసుకున్న మెపా (ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్రం) ముదిరాజ్ దాతల నుండి 30 వేల రూయలను సేకరించి శోభన్ భార్య పుష్పలత పేరు మీద పిల్లల పై చదువుల నిమిత్తం పోస్ట్ ఆఫీస్‌లో డిపాజిట్ చేశారు. అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ దాతలు ఇచ్చిన డబ్బులను పిల్లల విద్య కోసం ఉపయోగించాలని మెపా విద్యా ఉద్యోగ సాధికారత కోసం పనిచేస్తుందని, రాష్ట్రంలో ఉన్న ముదిరాజులు ఎవరికి చేయి చాచకుండా స్వశక్తితో తలా ఇంత సహాయం చేసుకుంటూ పోతే మన బలం గొప్పగా కనబడుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ముందుండి నడిపిన జిల్లా ఉపాధ్యక్షులు దండు చిరంజీవి, శ్రీనివాస్‌లను అభినందించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట డివిజన్ అధ్యక్షులు గోరెల భిక్షపతి, జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల కుమార్, కీసరి సాంబరాజు, సొనబోయిన రవి చంద్ర, పెండ్యాల కృష్ణ, డివిజన్ నాయకులు దండు శ్రీనివాస్, తంగెళ్ళ ప్రవీణ్,స్వామి, మండల నాయకులు మల్లయ్య, నర్సయ్య, సురేష్ కుటుంబ సభ్యులు విజయ, శ్రీను, ఎల్లమ్మ, ముదిరాజ్ పెద్దలు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు నివేశన స్థలాలకై మంత్రికి వినతి పత్రం

**ములుగు, మే 26, ప్రభాతవార్త :**
జర్నలిస్టులకు నివేశన స్థలాలు ఇప్పించాలని స్త్రీ శిశు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్‌లకు గట్టమ్మ దేవాలయం వద్ద జర్నలిస్టుల శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ములుగు జిల్లాలో వివిధ అభివృద్ధి పనులు ప్రారంభించడానికి విచ్చేసిన సందర్భంగా జర్నలిస్టులు యూనియన్ లకు అతీతంగా వినతి పత్రం సమర్పించారు. వివిధ శాటిలైట్ టీవీ చానల్స్, వివిధ



దినపత్రికలలో పనిచేస్తున్న జర్నలిస్టులు బీపీఎల్ లో గత కొన్ని సంవత్సరాలుగా జీవిస్తున్నారని మంత్రి సత్యవతికి వివరించారు. ములుగు జిల్లా కేంద్రంలో గత 20 ఏళ్లుగా సేవలందిస్తున్నామని, తెలంగాణ ఉద్యమంలో వార్తలతో పాటు మా వంతుగా ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నామని గుర్తు చేశారు. ఈ సందర్భంగా మంత్రి సత్యవతి రాథోడ్, జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్‌లు సానుకూలంగా స్పందించారు. వినతి పత్రం అందజేసిన వారిలో జర్నలిస్టులు గాదం దేవేందర్, నర్ర రఘువీర్, గజ్జి రాజేశ్, గుగ్గిళ్ల సుజన్, కోరె అరవింద్, పోలోజు రామ్మూర్తి, పొన్నాల స్వామి, ముకులోతు శరత్, తడుక హరీష్, సుమన్ తదితులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## జాకారంలో ఫిల్లింగ్ స్టేషన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి సత్యవతి రాథోడ్



**ములుగు, మే 25, ప్రభాతవార్త :**
ములుగు మండలంలోని జాకారంలో గిరిజన కో ఆపరేషన్ ఆధ్వర్యంలో ఫిల్లింగ్ స్టేషన్ నిర్మాణ పనులకు మహిళా శిశు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ శుక్రవారం జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్, ట్రైకార్ చైర్మన్ రాంచెంద్రు నాయక్, రాష్ట్ర గిరిజన సహకారం సంస్థ చైర్మన్ వాల్య నాయక్, ఐటీడీఏ పీఓ అంకిత్, జిల్లా అదనపు కలెక్టర్ ఇలా త్రిపాఠి, జడ్పీ వైస్ చైర్మన్ నాగజ్యోతిలతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, డీఆర్వో కూతాటి రమాదేవి, జడ్పీటీసీ సకినాల భవాని, ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్, ఎంపీటీసీ రాధిక, డిసిసి డి.ఎం. ఎం. ప్రతాప్ రెడ్డి, డిటిడిఓ దేశిరామ్, జిసిసి మేనేజర్ శ్రీనివాస్, తహసీల్దార్ సత్యనారాయణ స్వామి, ఎంపీడీఓ ఇక్బాల్, జాకారం సర్పంచ్ దాసరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన బాక్సర్లు



**ములుగు, మే 26, ప్రభాతవార్త :**
సిఎం కప్ 2023 రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలకు ములుగు జిల్లాకు చెందిన నలుగురు క్రీడాకారులు ఎంపికైనట్లు బాక్సింగ్ కోచ్ మామిడిపల్లి రమేష్ శుక్రవారం తెలిపారు. ఈ నెల 22 వ తేదీ నుండి 24 వరకు ఏటూరునాగారం లో జరిగిన పోటీలలో వెంకటాపూర్ మండల కేంద్రానికి చెందిన జన్ను ప్రవీణ్ 48 కిలోల విభాగంలో, చంటి వివేక్ 51 కిలోల విభాగంలో, మామిడిపల్లి సిద్ధు 57 కిలోల విభాగంలో ప్రతిభ కనబరిచారు. బాలికలలో మంగపేట మండలం కమలాపురం గ్రామానికి చెందిన కొత్తపేట మాధురి 48 కిలోల విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 28 నుండి 30 వ తేదీ వరకు హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో జరగబోయే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని రమేశ్ తెలిపారు. ఈ క్రీడాకారులను డివైఎస్ఓ పి.వి. రమణ చారి, ఎంపీడీఓలు శ్రీనివాస్, శ్రీధర్, సీనియర్ క్రీడాకారులు అభినందించారు.

## మంత్రి, కార్పోరేషన్‌లకు జడ్పీ చైర్మన్ ఘన స్వాగతం



**ములుగు, మే 24, ప్రభాతవార్త :**
స్త్రీ శిశు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, ట్రైకార్ చైర్మన్ రాంచెంద్ర నాయక్, జీసీసీ చైర్మన్ వాల్య నాయక్‌లకు ములుగు జడ్పీ కుసుమ జగదీశ్వర్ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలసి చైర్మన్ గట్టమ్మ దేవాలయం వద్ద ఘన స్వాగతం పలికారు. అనంతరం గట్టమ్మ తల్లికి ప్రత్యేక పూజలు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బాదం ప్రవీణ్, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు పోరిక విజయ రాం నాయక్, జడ్పీటీసీ సకినాల భవాని, జడ్పీ వైస్ చైర్మన్ బడే నాగజ్యోతి, ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్, టౌన్ ప్రసిడెంట్ చెన్న విజయ, యూత్ నియోజకవర్గ నాయకులు కోగిలి మహేశ్, బైకాని సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ సాగుపై రైతులకు వ్యవసాయ శాఖ వారి అవగాహన



**కన్నాయిగూడెం ప్రభాతవార్త:**
మండలంలోని రైతు వేదికలో వ్యవసాయ శాఖ వారి ఆధ్వర్యంలో పామ్ ఆయిల్ పంట సాగుపై కన్నాయిగూడెం మండల రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు ఏటూరునాగారం శ్రీధర్ హాజరయ్యారు. అనంతరం ఏడీఏ శ్రీధర్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ.. పామ్ ఆయిల్ పంట సాగు డిమాండ్ ఉన్న పంట అని ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలకు 90శాతం సబ్సిడీతో పామ్ ఆయిల్ మొక్కలను 100% సబ్సిడీతో డ్రిప్ మెటీరియల్ రైతులకు అండిస్తున్నదని అన్నారు. అదేవిధంగా జిల్లా హార్టికల్చర్ అధికారి వేణుమాధవ్, వ్యవసాయ అధికారి పోరిక జైసింగ్ మాట్లాడుతూ.. మండలంలో 200 ఎకరాల వరకు పామ్ ఆయిల్ సాగు చేపట్టాలని, పెద్దరైతులు పామ్ ఆయిల్ సాగు చేసుకోవడానికి ముందుకు రావాలని అన్నారు. ఎకరానికి 59 పామ్ ఆయిల్ మొక్కలు పడతాయని, 12 నెలల కలిగిన మొక్కలను రైతులకు అందజేస్తామని అన్నారు. రైతులు పట్టా పాస్ బుక్, సెనులో బోర్ సౌకర్యం కలిగి ఉండాలని అన్నారు. అలాగే పంట మార్కెటింగ్ సమస్య లేకుండా ములుగు జిల్లాలో పామ్ ఆయిల్ తయారీ ఫ్యాక్టరీని ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నాడని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ కళ్యాణి, నర్సరీ మేనేజర్ శివకృష్ణ, రైతులు, పర్టిలైజర్ యజమానులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### -బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కృష్ణవేణి నాయక్



**గోవిందరావుపేట ప్రభాతవార్త:**
శుక్రవారం పసర గ్రామంలోని పన్నాల శ్రీనివాస్‌రెడ్డి గార్డెన్‌లో బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు మద్దినేని తేజరాజు ఆధ్వరంలో మండల కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిధిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గం కృష్ణవేణి నాయక్ హాజరయ్యారు. సమావేశాన్ని ఉద్దేశించి కృష్ణవేణి నాయక్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లాలని, జన సంపర్క్ అభియాన్ మే 30 నుంచి జూన్ 30 వరకు జరిగే కార్యక్రమంలో మండల కమిటీ, శక్తి కేంద్ర ఇంచార్జ్‌లు బూత్ కమిటీల అధ్యక్షుల ఉహాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చౌగాని స్వప్న, జిల్లా ప్రచార కార్యదర్శి రుద్రారపు సురేష్, సీనియర్ నాయకులు సూరపనేని వెంకట సురేష్, కొత్త సుధాకర్‌రెడ్డి, యార్లగడ్డ నాగేశ్వరరావు, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు అంతిరెడ్డి రమాదేవి, దావుల స్వప్న, మండల ఉపాధ్యక్షులు బూర్గుల చంద్రమౌళి, మూల కుమార్, రాజారపు రామచంద్రు, మండల శ్రీకాంత్, బర్ల సంజీవరెడ్డి, వద్దుల వీరేందర్, మండలంలోని అన్ని బూత్ అధ్యక్షులు, ఇన్చార్జీలు, మండల కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఐటిడిఏలో గిరివికాసం గోల్‌మాల్..?

-ఏజెన్సీ గిరిజనుల భూములు అన్యాక్రాంతమే .. -మహబూబాబాద్‌కే గిరివికాస్ ఇస్తున్న వైనం -బీడులుగా మారుతున్న ఏజెన్సీ గిరిజనుల భూములు -ఆదివాసీల నోట్లో మట్టికొడుతున్న గిరివికాస రుణాలు -కోట్లు కొల్లగొడుతున్న గిరివికాస పథకం -బోర్లు వేసిరి .. కరెంటు లైన్‌లు మరిచిపోయెను -పీవో దృష్టికి వెళ్ళకుండా అడ్డుపడుతున్న పెద్దాయన



**మేడారం, ప్రభాతవార్త :**
ఏజెన్సీ ప్రాంతానికి చెందాల్సిన గిరివికాసం ఇక్కడి భూముల్లో బోర్లు వేయడం లేదు. మహబూబాబాద్ జిల్లాలోనే సరిపెడుతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ఒక్కొక్క గిరివికాసం యూనిట్ అయ్యే ఖర్చు బోర్ల నిర్మాణం, కరెంటు లైన్, విద్యుత్ మోటార్ వేసేందుకు రూ.5లక్షలను గిరిజన లబ్ధిదారుడికి మంజూరైన యూనిట్ కింద రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుంది. బోరు కావాల్సిన గిరిజన లబ్ధిదారులు అర్జి పెట్టుకుని 5 సంవత్సరాల కాలంగా బోరు మంజూరైనప్పటికి కావాల్సిన కరెంటు లైన్, విద్యుత్ మోటార్ అమర్చకపోవడం విడ్డూరంగా ఉందంటున్నారు. ఏజెన్సీ ప్రాంతమైన తాడ్వాయి మండలంలోనే 270 మంది గిరివికాస పథకానికి అర్జి పెట్టుకున్నారు. వీటి కింద రూ.1.5కోట్లు మంజూరయ్యాయి. కానీ అధికారులు మాత్రం బోర్లు వేసి విద్యుత్ లైన్‌లు ఏర్పాటు చేయకుండా విద్యుత్ మోటార్ కూడా ఏర్పాటు చేయలేదని లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు. రెండేండ్ల కాలం దాటినప్పటికి ఈ సమస్య ఇలానే ఉందని, సాగునీరు లేకపోవడంతో తమ భూములు బీడులుగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాడ్వాయి మండలం వలెనే మగతా మండలాల్లో కూడా ఒక్కొక్క మండలానికి రూ.200ల నుండి 320 వరకు బోర్లు వేసిరి. కానీ విద్యుత్ లైన్‌లు, విద్యుత్ మోటార్‌లను అమర్చలేదు. వీటికి అయ్యే డబ్బు నంత సంబంధిత శాఖ అధికారులు గోల్‌మాల్ చేశారని ఆరోపిస్తున్నారు. ఇదిలా ఉండగా ఏజెన్సీ ప్రాంతంలోని నాలుగు మండలానికి చెందిన గిరివికాస పథకం యూనిట్లను మహబూబాబాద్ జిల్లాకు పథకాన్ని దారి మల్లించి మహబూబాబాద్ జిల్లాకు పూర్తిగా అమలు చేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. మహబూబాబాద్ జిల్లాలో లంబాడీల భూములకు సాగునీటి పథకాన్ని అందించే గిరివికాసాన్ని అమలు చేస్తూ బోర్లు వేయడం, కరెంటు లైన్‌లు ఏర్పాటు చేయడం, విద్యుత్ మోటర్‌లు అమర్చి పూర్తిగా సహకరిస్తున్నారని, ఏజెన్సీ గిరిజన సంఘాలు ఆరోపిస్తున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో వేలాది ఎకరాల భూములు సాగునీరు లేక సాగుకు నోచుకోవడం లేదన్నారు. కోట్లాది నిధులను మహబూబాబాద్ జిల్లాకు కేటాయించి వ్యవసాయ అభివృద్ధికి దోహదపడడం ఏమిటని ఆదివాసీ సంఘాలు ధ్వజమెత్తుతున్నాయి. ఇప్పటికైనా ఏజెన్సీ ప్రాంతంలోని గిరివికాస పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

## కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

**కన్నాయిగూడెం ప్రభాతవార్త:**
ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలో కళ్యాణలక్ష్మి చెక్కులను ములుగు ఎమ్మెల్యే సీతక్క చేతుల మీదుగా లబ్ధిదారులకి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ గణేష్, సీనియర్ అసిస్టెంట్ ధనలక్ష్మి, డీసీసీ అధ్యక్షులు పైడాకుల అశోక్ పటేల్, ఎంపీపీ జనగాం సమ్మక్క, వైస్ ఎంపీపీ బొల్లె భాస్కర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎండి.అప్సర్ పాషా, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జాడి రాంబాబు, వివిధ గ్రామాల సర్పంచు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# కన్నాయిగూడెంలో మంత్రి సత్యవతి రాథోడ్ పర్యటన

## నూతనంగా ఏర్పడిన మండలం అభివృద్ధిలో ముందుండాలి

## ప్రజల వద్దకే ప్రభుత్వం పాలన

## ఏజెన్సీ ఏరియాలో పలు ప్రభుత్వ భవనాలను ప్రారంభించిన మంత్రి



**కన్నాయిగూడెం ప్రభాతవార్త:**
గిరిజన సంక్షేమ, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ శుక్రవారం కన్నాయిగూడెం మండలంలో పర్యటించారు. ఉమ్మడి ఏటూరునాగారం నుంచి విడిపోయి నూతన మండలంగా ఏర్పడిన కన్నాయిగూడెంలో అన్ని రకాల ప్రభుత్వ కార్యాలయాలు ఉండాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు పలు ప్రభుత్వ శాఖలకు శాశ్వత భవనాలను నిర్మించి ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని మంత్రి సత్యవతి రాథోడ్ పేర్కొన్నారు. ఏజెన్సీ ఏరియా అయినటువంటి కన్నాయిగూడెంలో ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటుతో ప్రజల వద్దకి ప్రభుత్వం పాలన అందించడం సులభతరం అవుతుందని అన్నారు. గతంలో మండల కేంద్రం నుంచి ఏటూరునాగారం వెళ్లాలంటే ఖర్చుతో పాటు సమయం కూడా వృధా అయ్యేదని తెలిపారు. ముప్పనపల్లి జీసీసీ వద్ద కన్నాయిగూడెం బారాస అధ్యక్షులు సుగ్గల సమ్మయ్య ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ములుగు, భూపాలపల్లి జిల్లాల రైతు బంధు అధ్యక్షులు పల్లా బుచ్చయ్య శాలువాతో మంత్రి సత్యవతి రాథోడ్ సన్మానించడం జరిగింది.

### జీసీసీ పెట్రోల్ బంక్ ప్రారంభం

మండల కేంద్రం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు వాహనదారులకి పెట్రోల్, డిజిల్ కష్టాలు తప్పేవికావు, జీసీసీ అధికారులు స్పందించి ముప్పనపల్లి గ్రామం బోరుగూడెం వద్ద గిరిజన ఫిల్లింగ్ స్టేషను ప్రారంభించడం జరిగింది. శుక్రవారం స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి మంత్రి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. దీంతో మండల ప్రజలకి పూర్తిగా జీసీసీ పెట్రోల్ బంక్ వినియోగంలోకి రావడం జరిగిందని అధికార వర్గాలు పేర్కొన్నారు. జీసీసీ పెట్రోల్ బంకులో సోలార్ ప్యానల్ ద్వారా కరెంటు ఉన్నా లేకున్నా వినియోగదారులకి సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. జీసీసీ పెట్రోల్ బంకులో గత తొమ్మిది నెలలుగా జరిగిన అవినీతిని అధికార యంత్రాంగం విచారణ జరపకుండా పెట్రోల్ బంకును ప్రారంభించడంతో మండలంలోని ప్రజలు జీసీసీ అధికారులు అవినీతి తిమింగలాలుగా తయారయ్యారని గుసగుసలాడటం జరిగింది.

### బస్తీ దవాఖాన ప్రారంభం

కన్నాయిగూడెం మండల కేంద్రంలో బస్తీ దవాఖానను మంత్రి సత్యవతి చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం మంత్రి సత్యవతి మాట్లాడుతూ.. మారుమూల ఏజెన్సీ గ్రామాల్లో ప్రభుత్వ వైద్యం ప్రజల వద్దకు అందుబాటులో ఉంచడం కోసమే బస్తీ దవాఖానాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. బస్తీ దవాఖానలో వైద్యులు అందుబాటులో ఉండటంతో ప్రజలకి వైద్యం సులభతరం అవుతుందని ముఖ్యమంత్రి కేసీఆర్ అనుకున్న ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా కన్నాయిగూడెంలో అడుగుల వేయడం చాలా సంతోషంగా ఉందని మంత్రి తెలిపారు.

### జర్నలిస్టుల వినతిపత్రం

మండల పర్యటనలో ఉన్న మంత్రికి కన్నాయిగూడెం వర్కింగ్ జర్నలిస్టులు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. మండలం పత్రికను నమ్ముకుని కుటుంబాలను పోషించుకోవడం జరుగుతుందని, ఎలాంటి జీతాలు లేకుండా నిస్వార్థంగా ప్రజలకి, ప్రభుత్యానికి మధ్య వారధిగా పనిచేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ పథకాలు అయినటువంటి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, దళిత జర్నలిస్టులకి దళితబంధు పథకం వర్తింపు చేయాలని కోరారు.

### మండల ప్రజాపరిషత్ కార్యాలయం ప్రారంభం

మండల ప్రజాపరిషత్ కార్యాలయంను మంత్రి సత్యవతి, ములుగు జిల్లా బారాసా అధ్యక్షుడు కుసుమ జగదీశ్‌తో కలిసి ప్రారంభించారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయం అందుబాటులో రావడంతో మండలంలోని అన్ని గ్రామాల ప్రజలకి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ఇలా త్రిపాఠి, ములుగు ఎస్పీ గౌష్ ఆలం, ఓఎస్డీ అశోక్‌కుమార్, డీపీఆర్ఓ రఫీక్, ఎమ్మెల్యే సీతక్క, కన్నాయిగూడెం మండల సర్పంచులు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, వైస్ ఎంపీపీ తదితరులు పాల్గొన్నారు.





# మానవ మనుగడకు మొక్కలే ఆధారం



**నెక్కొండ, మే 26, ప్రభాతవార్త**
మానవ మనుగడకు మొక్కలే ప్రధానమైన ఆధారమని శ్రీవికాస్ ఒకేషనల్ కళాశాల ప్రిన్సిపాల్ తాటిపర్తి అంజన్‌రెడ్డి అనసూర్య దంపతులు అన్నారు. శుక్రవారం వారి వివాహ వార్షికోత్సవం సందర్భంగా వన ప్రేమికుడు జీవ వైవిద్య అవార్డు గ్రహిత, గ్రీన్ ఇండియా చాలెంజ్ అవార్డు గ్రహిత అంబేద్కర్ స్ఫూర్తి పురస్కార్, బయోడైవర్సిటీ అవార్డు గ్రహిత, సమ్మయ్యని వారి యొక్క సామాజిక సేవలు ఈ విధంగానే ఎల్లప్పుడూ కొనసాగించాలని కోరుకుంటూ వారిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో తాటిపర్తి నాగప్రణవి, నాగవైష్ణవి తదితరులు పాల్గొన్నారు.

# సబ్బండ వర్గాలకు సంక్షేమ పథకాలు..

## స్వపరిపాలనలో సుభిక్ష పాలన

## ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి

## బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి





**మొగుళ్లపల్లి, మే 26, ప్రభాతవార్త**
సబ్బండ వర్గాలకు సంక్షేమ పథకాలు అందిస్తూ స్వరాష్ట్ర కాంక్షలను నెరవేరుస్తూ సుపరిపాలన అందిస్తున్నా గొప్ప నాయకుడు, ముఖ్యమంత్రి కేసిఆర్ అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతితో సమావేశంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. మండలంలో వేల కోట్లతో రెండు దఫాలుగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. మారుమూల గ్రామాలకు లింక్ రోడ్డు వేయడం జరిగిందని, పరకాల నుండి మండలకేంద్రానికి డబుల్ రోడ్డు నిర్మించడం జరిగిందని తెలిపారు. నీటి వనరులను చేపట్టాలనే ఉద్ధేశ్యంతో చెక్ డ్యాములు నిర్మించడం జరిగిందని పేర్కొన్నారు. నాడు రైతు వ్యవసాయం చేయాలంటే నీళ్లు లేక సరైన సమయంలో కరెంటు లేక నిర్ణీత సమయంలో ఎరువులు అందక ఎన్నో కష్టాలు పడ్డ రోజుల నుంచి 24గంటల నాణ్యమైన విద్యుత్, ఎండల్లో కూడా మత్తల్లు పడేలా చెరువులు ఉన్నాయనీ, రైతులకు రైతు భీమా, రైతు బంధు అందిస్తూ దేశంలో ఎక్కడా లేని విధంగా దళిత సోదరుల కుటుంబాల్లో ఒక నూతన అధ్యాయాన్ని చుట్టి దళితబంధు పథకం ద్వారా వారి కుటుంబాల్లో కొత్త వెలుగులు ప్రభుత్వం నింపిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రతి ఇంటి గడపకు కేసిఆర్ సంక్షేమ పథకం అందని ఇల్లు లేదని చెప్పడంతో అతిశయోక్తి లేదన్నారు. పార్టీలో పాత, కొత్త అనే వర్గం ఏనాడు రాదని, గడిచిన ప్రతి ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ ఇచ్చిన మండలం అని అన్నారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ జోరుక సదయ్య, ఎంపిపి యార సుజాత-సంజీవ రెడ్డి, పిఏసిఎస్ ఛైర్మన్ సంపెల్లి నర్సింగరావు,వైస్ ఎంపిపి పోలీనేని రాజేశ్వరరావు, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు చదువు అన్నారెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటీసీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సి సీ రొడ్డు పక్కనే బోరు సెప్టిక్ ట్యాంక్ నిర్మాణం

**ఎల్కతుర్తి ప్రభాతవార్త మే 26:**
మండల పరిధలోని దామేర గ్రామములో కొత్తగా నిర్మిస్తున్న ఇండ్లకు పర్మిషన్ వెంట వెంటనే ఇవ్వడం కామన్ గావస్తుంది అయితే గ్రామ ప్రజలు కాలనీ వాసులు తెలిపిన వివరాల ప్రకారం 10వ వార్డులో నిబంధనలకు విరుద్ధంగా కట్టడాలు నిర్మిస్తున్నారు సెప్టిక్ ట్యాంక్ నిత్యం ప్రజలు వేహికిల్స్ వెళ్ళే రహదారిలో సెప్టిక్ ట్యాంక్లు నిర్మించడం వలన రాకపోకల్లో బాటసారులకు ఇబ్బంది కలగడంతో పాటు విషన్ భగీరథ పైపు లైన్‌లో నీరు కలిషితమయ్యే ప్రమాదం ఉందని ప్రజలు పత్రికకు తెలియ చేసారు. సంబంధిత తధికారులు వెంటనే సెప్టిక్ ట్యాంక్ నిర్మాణం అపాలనీ కాలనీ వాసులు డిమాండ్ చేశారు.





# మున్సిపల్ కమీషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన సిబ్బంది

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**
గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమీషనర్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన షేక్ రిజ్వాన్ బాషాను బల్దియా కార్యాలయలో కమీషనర్ చాంబర్లో వారిని మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కలను పుష్పగుచ్చాలను అందజేసి బల్దియా సిబ్బంది, కమీషనర్‌ను కలిసిన వారిలో రాచర్ల సందీప్, మోరె రమేష్, ఫోరోజ్, సురేష్, వినోద్, కళ్యాణ్, నవీన్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# బండి సంజయ్ పిచ్చోడు

### కాంగ్రెస్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్

### గౌరవెల్లి ప్రాజెక్ట్ 70 శాతం పూర్తి చేసింది కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి



**భీమదేవరపల్లి ప్రభాతవార్త మే 26:** బండి సంజయ్ పిచ్చోడు కాంగ్రెస్ పాలనలోనే సాంకేతిక అభివృద్ధి జరిగిందని మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం భీమదేవరపల్లి మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం మండల అధ్యక్షులు కేతిరి లక్ష్మారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి హాజరై భారత రాష్ట్రపతి ముర్మా చిత్రపటానికి పాలాభిషేకం చేసి అనంతరం వారు మాట్లాడుతూ దేశం కోసం రెండు ప్రాణాలను బలిదానం చేసిన కుటుంబానికి కక్షపూరితంగా వ్యవహరిస్తూ రాహుల్ గాంధీ ఎంపీ సభ్యత్వాన్ని చర్య అని అన్నారు. రాజీవ్ గాంధీ వలన దేశంలో సాంకేతిక అభివృద్ధి జరిగిందని ప్రతి ఒక్కరూ సెల్ ఫోన్స్ కంప్యూటర్స్ వాడ్డానికి కారణం కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. జూన్ 2 నుంచి జరిగే దశాబ్ది ఉత్సవాలు కాదని కెసిఆర్ కుటుంబానికి శతాబ్ది సంవత్సరాల సంపాదన ఉత్సవాలని ధ్వజమెత్తారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పాలనలో 10 సంవత్సరాలలో 70శాతం పూర్తిచేస్తే కెసిఆర్ పాలన 25శాతం కూడా పూర్తి చేయలేని అసమర్ధత పాలన అని ఎద్దేవా చేశారు. మహాత్మా గాంధీ ఉపాధి హామీ పనులను నిరుపేదల ఉపాధికి కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిందని టిఆర్ఎస్ బిజెపి పాలనలో ఉపాధి హామీకి కూలీలకు అసౌకర్యాలు కూలీలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం పాలన ప్రజలను మద్యం మత్తులో వుంచి 40 వేల కోట్లను దోచుకుంటున్నారని కాంగ్రెస్ పార్టీ కల్లాల దగ్గరనే వరి ధాన్యాలు కొనుగోలు చేసేదని ఇప్పుడు వరకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులను ఇబ్బందుల గురిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు అశోక్ రెడ్డి, కేడం లింగమూర్తి శివయ్య, మాజీ ఎంపీపీ అశోక్ ముఖర్జీ, కోడూరి సరోజన, ఆదరి రవి, అసెంబ్లీ జనరల్ సెక్రెటరీ పీచంపల్లి రాజిరెడ్డి, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నరేందర్ గైడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలుగూరి రాజు, గుడి కందుల శంకరయ్య, మంగ రామచంద్రం, చంద్రశేఖర్ గుప్తా, సుదర్శన్ రెడ్డి, మాదుగుల గోపి, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి

### కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ గౌడ్

**ఎల్కతుర్తి ప్రభాతవార్త మే 26:** మండల కేంద్రంలో స్థానిక సత్య సాయి గార్డెన్లో కరీంనగర్ మాజి ఎంపీ పార్లమెంటు సభ్యులు పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే అల్గిరడ్డి ప్రవీణ్ రెడ్డి, ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరై వారిని ఉద్దేశించి మాట్లాడాతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కట్టుబడి ఉండి సోనియా గాంధీ సహకారముతో తెచ్చుకున్నామని అన్నారు రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని కార్యకర్తలు సైనికుల్లాగా పని చేమాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పిసిసి సభ్యులు బొమ్మనపల్లి అశోక్ రెడ్డి, కేడం లింగ మూర్తి, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి బంక సంపత్ యాదవ్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, మండల పార్టీ అధ్యక్షులు సుకినే సంతాజి, ఎంపిటిసి ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి సర్పంచ్ ధాట్ల రాము మండల మహిళా అధ్యక్షురాలు పిన్నింటి సుష్మారెడ్డి, మండ సుమన్ గౌడ్, వివిధ గ్రామాల, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## వైద్య ఆరోగ్య శాఖలో ఉద్యోగుల క్రమభద్దీకరణ ఉత్తర్వులు అందజేత



**వరంగల్ ప్రభాతవార్త మే 26:** వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్ట్ ఉద్యోగులకు క్రమభద్దీకరించిన ఉత్తర్వులను వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.కాజీపేట వెంకటరమణ జిల్లా టిఎన్జివో నాయకుల చేతుల మీధుగా అందజేయడం జరిగింది. ఈ సంధర్బంగా డా.కాజీపేట వెంకటరమణ మాట్లాడుతూ సుధీర్గకాలం పాటు కాంట్రాక్టు ప్రతిపాదనగా పనిచేస్తున్న ఉద్యోగులను క్రమ భద్దీకరణ చేయడం హర్షం వ్యక్తం చేవారు. టిఎన్జివో వరంగల్ జిల్లా అధ్యక్షులు గజ్జల రావకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర సంఘం కృషితో ఉద్యోగుల క్రమభద్దీకరణ సాధ్యం అయ్యిందని తెలిపారు. ఇటినుండి రెగ్యులర్ అయిన ఉద్యోగులకు టిఎన్జివో సంఘం అన్నివిధాలుగా సహాయ సహాకారాలు అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి డిఎం అండ్ హెచ్వో డా.గోపాల్రావు, డిప్యూటి డెమో అనిల్ కుమార్, టిఎన్జివో జిల్లా కార్యదర్శి గాజ వేణుగోపాల్, కోశాధికారి పాలకుర్తి సదానందం, మెడికల్ ఫోరం అధ్యక్షులు మాడిశెట్టి శ్రీనివాస్, కార్యాలయ ఉద్యోగులు చంద్రకళ, త్రివేణి, శంకేశ్, రాజేశ్, గొడిశాల బాస్కర్ గౌడ్, రంజిత్, రాధాకృష్ణ, వేణు, రత్నాకర్, సత్యనారాయణ, మార్కెటింగ్ వెంకన్న, మేరళి, శివ, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్యూజే నేషనల్ కౌన్సిల్ సభ్యులుగా రాజన్న

**వరంగల్ ప్రభాతవార్త మే 26:** నేషనల్ యూనియన్ ఆఫ్ జర్న లిస్ట్స్ ఇండియా ఎన్యూజే (ఐ) జాతీయ కార్యవర్గ సభ్యులుగా వరంగల్ ఆంధ్రజ్యోతి దిన పత్రికలో జర్నలిస్ట్గా పనిచేస్తున్న సోతరవేని రాజన్న నియామకమయ్యారు. ఇటీవల ఒడిస్సా రాష్ట్రంలోని జజ్పూర్నగరంలో నిర్వహించిన ఎన్యూజే (ఐ) జాతీయ కార్యవర్గ సమావేశాల్లో ఈ నిర్ణయం తీసున్నట్లు



యూనియన్ నేషనల్ సెక్రెటరి జనరల్ సురేష్ శర్మ పేర్కొన్నారు. యూనియన్ జాతీయ అధ్యక్షులు అశోక్ మాలిక్, ప్రాంతీయ ప్రతినిధి నాగేశ్వర్ రావు, ఇతర అఫీస్ బేరర్స్ ఆమోదం మేరకు రాజన్నను జాతీయ కార్యవర్గ సభ్యులుగా నియమిస్తున్నట్లు శుక్రవారం ఉత్తర్వులు జారీచేశారు. ఈ సందర్బంగా రాజన్న మాట్లాడుతూ యూనియన్ బలోపేతానికి కృషి చేస్తానని తన నియామకానికి సహకరించిన యూనియన్ జాతీయ ఉపాధ్యక్షులు నారగోని పురుషోత్తం గౌడ్కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## చెరువులో మునిగి అన్నాదమ్ముల్లు మృతి

### దామెర గ్రామంలో విషాద చాయలు

**ఎల్కతుర్తి ప్రభాతవార్త మే 26:**



ధామెర గ్రమానికి చెందిన గొర్రె సుమన్ కుమారులు మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వివరాల్లోకి వెళితే హన్మకొండ జిల్లా రాంపూర్ లోని కుటుంబ సభ్యులు దామేర గ్రామము నుండి కుటుంటబ సమేతంగా రాంపుర్లో జరిగే పెళ్లి వేడుకలకు హాజరు కాగా సుమన్ కుమారులు అన్న తమ్ముల్లు గ్రామము పక్కనే ఉన్న చెరువులోకి దిగి మునిగి పోయిన విషయాన్ని స్నేహితుడు వారి కుటుంబ సభ్యులకు తేలుపగ సంఘటన స్థలానికి చేరుకొగ అప్పటికే మృతి చెందారు. వారిని చుసి తల్లి తండ్రులు కుటుంబ సభ్యుల ఆర్థ నాదాలు అక్కడి వారిని కన్నీరు పెట్టించాయి.




## నేరాలపై షీ టీమ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం

### షీ టీమ్ ఎస్.ఐ విద్యాసాగర్



**వరంగల్ క్రైం ప్రభాతవార్త మే 26:** నేరాలు, అఘాయిత్యాలు పెరుగుతున్న నేటి కాలంలో నేరాల అదుపులో విద్యార్ధలు కీలకపాత్రషించాలని, జాగ్రత్తతో మెలగడం వల్ల నేరాలను అదుపు చేయవచ్చని వరంగల్ షీ టీమ్ సబ్ ఇన్స్పెక్టర్ కంచి విద్యాసాగర్ అన్నారు. హన్నకొండ లోని ఓ కళాశాలలో దాదాపుగా 100మంది విద్యార్థులతో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ సైబర్ నేరాలు, విద్యార్థుపై జరుగుతున్న అఘాయిత్యాలను ఈవ్టీజింగ్ ర్యాగింగ్ పై అవగాహన పెంచుకోవాలని అన్నారు. అమ్మాయిలు ఫేస్ బుక్, ఇన్ స్టా గ్రామ్ లాంటి సోషల్ మీడియాలో వ్యక్తిగత ఫోటోలు, వివరాలు పంచుకోవడంలో జాగ్రత్త వహించాలని అన్నారు. విద్యార్థులు ఎవరి నుండైన ఇబ్బందులకు గురైనప్పుడు, ఎవరైనా అనుచితంగా, అసభ్యంగా ప్రవర్తించినట్లైతే ధైర్యంగా షీ టీమ్ వారికి సమాచారం ఇవ్వాలని టీమ్ మొబైల్ నంబర్స్ సి.పి.వాట్సాప్ నంబర్ 8712685257, సీఐ వాట్సాప్ నెంబర్ 8712685142, ఎస్.ఐ.వాట్సాప్ నెంబర్ 8712685270కి పిర్యాదు చేసిన వివరాలను గోప్యంగా ఉంచి నేరస్థులకు కౌన్సిలింగ్ ఇచ్చి చర్య తీసుకుంటామని తెలిపారు. విద్యార్థులకు సమస్యలు ఎదురైనప్పుడు తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, లెక్చరర్లతో పంచుకోవాలని, అలా పంచుకోవడం ద్వారా నేరాలను ప్రాథమిక దశలోనే నివారించ వచ్చని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ డ్ .బి.చంద్రమౌళి, షీ టీమ్ సబ్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ వి.వేణుగోపాల్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ బిచ్య నాయక్, కాలేజీ లెక్చరర్స్ ఎన్.ఎస్.ఎస్.పె ఓ ఐ.మంగమ్మ, డి.రాధిక, రామకృష్ణ తదితరులు హాజరైనారు.

## రాజనాల శ్రీహరిని పరామర్శించిన చైర్మన్ నాగుర్ల వెంకన్న



**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:** గ్రేటర్ వరంగల్ తూర్పు నియోజకవర్గానికి చెందిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాజనాల శ్రీహరి మాతృమూర్తి రాజనాల సత్యకళావతి ఇటీవల గుండుపోటుతో మరణించగా రాజనాల శ్రీహరిని వారి కుటుంబ సభ్యులను రైతు విమోచన సమతి చైర్మన్ నాగుర్ల వెంకన్న, స్వయంగా ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా రాజనాలను కలిసిన వారిలో బొల్లం రాజు, మహేశ్వరం, కిషన్రావు, పోలెపాక ప్రసాద్కుమార్, చిన్న, నరేందర్తో పాటు ప్రముఖులు వ్యాపార వేత్తలు తదితరులు పాల్గొని పరామర్శించారు.

# మాజీ సైనికుల సేవలు ప్రభుత్వం వినియోగించుకోవాలి

### -కల్నల్ డాక్టర్ మాచర్ల భిక్షపతి



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
జనగామ జిల్లాకేంద్రంలో ఈనెల 28వ తేదీన ఎన్ఎంఆర్ గార్డెన్స్‌లో జరిగే మాజీ సైనికుల ఆత్మీయ సమ్మేళనంను విజయవంతం చేయాలని కల్నల్ డాక్టర్ మాచర్ల భిక్షపతి అన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారతదేశంలో 40లక్షల మాజీ సైనికులు ఉన్నారని, మాజీ సైనికులు వారి సైనిక సేవలను పంచుకోవడం 1962యద్ధ అనుభవం, భారతదేశం తరుపున సైనికుల సేవలు గుర్తుచేసుకునే ఉద్దేశంతో ఈ ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సైనికుల అనుభవం దేశ సేవకు ఉపయోగపడాలనే ఉద్దేశంతో విద్యార్థులలో దేశభక్తి పెంపొందించడంలో మాజీ సైనికులు సిద్ధంగా ఉన్నట్లు, ప్రభుత్వం తమ సేవలను వినియోగించుకోవాలని కోరారు. ప్రతీ జిల్లాలో సైనికులకు కమ్యునిటి సెంటర్, సైనిల్ వెల్ఫేర్ సెంటర్, ఎక్స్ సర్వీస్ మెన్ కార్పోరేషన్ ఏర్పాటు, డిఫెనన్స కాలనీకి స్థల కేటాయింపు, డొమిసైల్ సమస్య పరిష్కారానికి కృషిచేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని తెలిపారు. అదేవిధంగా తెలంగాణలో మాజీ సైనికులు సేవలు చేయడానికి అవకాశం ఇవ్వాలని అన్నారు. ఆదివారం ఉదయం 10.30గంటలకుజరిగే ఈరాష్ట్ర స్థాయి సమ్మేళనానికి కల్నల్ డాక్టర్ మాచర్ల భిక్షపతి అధ్యక్షత వహిస్తారని, ముఖ్య అతిథిగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, శాసనసభ మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, జడ్పీచైర్మన్‌సంపత్‌రెడ్డి, ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య, ఆత్మీయ అతిథులుగా తెలంగాణ రాష్ట్ర సైనిక బోర్డు డైరెక్టర్‌కల్నల్ రమేష్‌కుమార్, జిల్లా మాజీ సైనికుల సంఘం అధ్యక్షులు చిర్ర రవీందర్‌రెడ్డి పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా మాజీ సైనికుల అసోసియేషనన చిర్ర రవీందర్‌రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ యూసుఫ్, ప్రధాన కార్యదర్శి అరవిందచారి, రాష్ట్ర సైనిక్ బోర్డు మెంబర్ డి.కరుణాకర్‌రెడ్డి, వై.వెంకటేశ్వర్లు, పల్లాజయపాల్‌రెడినడ, వనమాల సోమయ్య పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలి

### -బీజేపీ ర్త్రాష కార్యవర్గ సభ్యులు ఉడుగుల రమేష్



**స్టేషన్‌ఘన్‌పూర్, మే26 ప్రభాతవార్త :**
బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను గ్రామ గ్రామాన ఎండగట్టాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉడుగుల రమేష్ అన్నారు. శుక్రవారం స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రంలోని శ్రీరస్తు ఫంక్షన్‌హాల్‌లో బీజేపీ మండల అధ్యక్షులు గట్టు కృష్ణగౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన మండల కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ మంత్రి గుండె విజయ రామారావు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉడుగుల రమేష్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఉడుగుల రమేష్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో చేయాల్సి న బీజేపీ కార్యక్రమాలు, భవిష్యత్ కార్యాచరణపై సమావేశంలో ప్రధానంగా చర్చించడం జరిగిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వైఫల్యాలను గ్రామ గ్రామాన ప్రజల్లోకి తీసుకెళ్లేలా సమావేశానికి హాజరైన నాయకులకు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈనెల 30వ తేదీ నుంచి ప్రధానమంత్రి నరేంద్రమోడీ తొమ్మిదేళ్ల పాలన పూర్తికానున్న సందర్భంగా కేంద్ర ప్రభుత్వం పథకాలు, సాధించిన విజయాలపై ప్రజల్లోకి తీసుకొని వెళ్లే కార్యక్రమాలపై రానున్న 30రోజుల పాటు నిర్వహించనున్న వివిధ కార్యక్రమాలు గురించి చర్చించడం జరిగిందని రమేష్ తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బొజ్జపల్లి సుభాష్, వరంగల్ పార్లమెంట్ కో కన్వీనర్ ఇనుగాల యుగంధర్‌రెడ్డి, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం కన్వీనర్ ఐలోని అంజిరెడ్డి, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సౌడరమేష్, మండల ప్రధాన కార్యదర్శి బాస్కుల ఆరోగ్యం, జిల్లా కార్యవర్గ సభ్యులు తిరుపతి, మండల నాయకులు కుంభం సతీష్, చింతపండు నాగేందర్, యువమోర్చ జిల్లా అధికార ప్రతినిధి పుంద్ర నవీన్‌రెడ్డి, దళిత మోర్చ జిల్లా నాయకులు వెంకన్న, జిల్లాప్రధాన కార్యదర్శి రడపాక ప్రదీప్, శక్తికేంద్ర ఇన్‌చార్జిలు కందిమల్ల కృష్ణమూర్తి, తాళ్లపల్లి కిషోర్‌గౌడ్, బూర్ల విష్ణుమూర్తి, బూత్ అధ్యక్షులు బల్లరాజు పాల్గొన్నారు.

## పల్లగుట్టలో విజయవంతంగా బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం



**చిల్పూర్, మే26 ప్రభాతవార్త :**
మండలంలోని పల్లగుట్ట గ్రామంలోని శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామి దేవస్థానం చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు గెస్ట్‌హౌస్ ప్రాంగణంలో ఆయన ఆధ్వర్యంలో మండలపార్టీ అధ్యక్షులు భూక్య రమేష్ అధ్యక్షతన నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ మండల క్లస్టర్ 2 ఆత్మీయ సమావేశానికి ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య ముఖ్య అతిథిగా హాజరై పార్టీ శ్రేణులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే సతీమణి టి.భారతి హాజరయ్యారు. ఆత్మీయ సమావేశం ప్రారంభానికి ముందు ఎమ్మెల్యే రాజయ్య సీఎం కేసీఆర్ సందేశాన్ని ఆత్మీయ సమావేశానికి హాజరైన బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులకు చదివి వినిపించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలతో పార్టీ కుటుంబ సభ్యులతో మమేకమయ్యేందుకు కార్యకర్తల కష్టసుఖాలు తెలుసుకోవడానికి పార్టీ శ్రేణులు ఆత్మీయంగా కలుసుకోవడానికి పార్టీ కుటుంబ సభ్యులు ఆత్మీయ సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను నియోజకవర్గంలో ఇప్పటివరకు జరిగిన అభివృద్ధిని, పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ సంపత్‌రెడ్డి, మండల ఎంపీపీ సరిత, పార్టీ కోఆర్డినేటర్ కేశిరెడ్డి మనోజ్‌రెడ్డి, ముఖ్యనాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయ సమావేశాన్ని జయప్రదం చేయాలి



**స్టేషన్‌ఘన్‌పూర్, మే26 ప్రభాతవార్త :**
ఈనెల 29న స్టేషన్‌ఘన్‌పూర్ మండలంలోని మీదికొండ క్లస్టర్ చాగల్లు గ్రామ పరిధిలోజరిగే ఆత్మీయ సమావేశాన్ని జయప్రదం చేయాలని జనగామ జిల్లా స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి, వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి కోరారు. గురువారం మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్ అధ్యక్షతన మీదికొండ క్లస్టర్ కింద ఉన్నటువంటి పలు గ్రామాలలో సన్నాహక సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రవి, సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే రాజయ్య ఆదేశాల మేరకు క్లస్టర్‌పరిధిలోని రాఘవాపూర్, మీదికొండ, కొత్తపల్లి, తాటికొండ, జిట్టేగూడెం గ్రామాలలో సన్నాహక సమావేశాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. రానున్న రోజుల్లో బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి ఆత్మీయ సమావేశాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా సన్నాహక సమావేశాలు నిర్వహిస్తూ బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడం జరిగిందన్నారు. కావున ఆత్మీయ సమావేశంలో ప్రజలు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కందుల రేఖ గట్టయ్య, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి ఆకుల కుమార్, సర్పంచ్‌లు తాటికొండ సురేష్, చల్లా ఉమా సుదీర్‌రెడినడ, మాలోతు లలిత, హన్మంతు నాయక్, కందుల శ్రీలత శ్రీనివాస్, ఎంపీటీసీ గుర్రం రాజు, ఉపసర్పంచ్ మారపాక రాములు, బానోతు రవీందర్, గ్రామశాఖ అధ్యక్షుడు నునావత్ జేపాల్, పొన్నం శ్రీనివాస్, పాల్గొన్నారు.




## మంత్రి దయాకర్‌రావును సన్మానించి జీపీ కార్యదర్శులు



**పాలకుర్తి, మే26 ప్రభాతవార్త :**
జీపీ కార్యదర్శులను రెగ్యులరైజేషన్ ప్రక్రియ ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో శుక్రవారం మండలకేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో జీపీ కార్యదర్శులు మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును సన్మానించి స్వీట్లు పంపిణీ చేశారు. ఈసంరదర్భంగా సంఘం మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు యుగంధర్ మహేష్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా జీపీ కార్యదర్శులు యుగంధర్,మహేష్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా జీపీ కార్యదర్శులుగా పనిచేస్తున్న తమను రెగ్యులర్ చేయాలని ప్రభుత్వాన్ని కోరడంతో ప్రభుత్వం నిర్ణయంపట్ల మంత్రిని సన్మానించినట్లు తెలిపారు. కార్యక్రమంలో జీపీ కార్యదర్శులు మోహన్, ప్రియాంక, వెంకటేశ్, శ్రీకాంత్,రాజు, కవిత, రమ్య, యూసఫ్‌ఖాన్, సంగీత, శిరీష, లింగయ్య, కిషోర్, సంగీత, సతీష్, సాంబరాజు, సారయ్య, విజయ్‌చంద్ర, శేఖర్, పరుశరాములు, మహేందర్, విద్యాసాగర్, అనూష, రమేష్, లింగయ్య, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## పాలీసెట్‌లో ర్యాంకు సాధించిన చందా కార్తిక్

**జనగామ టౌన్, మే26 ప్రభాతవార్త :**



పాలీసేట్ 2023 ఫలితాలలో 3749 ర్యాంకు సాధించిన జనగామ పట్టణానికి చెందిన చందా శ్రీనివాస్ -స్వాతి దంపతుల కుమారుడు కార్తిక్‌ను శుక్రవారం వాసవి కన్యకాపరమేశ్వరి చారిటబుల్ ట్రస్టు వారు అభినందించి శాలువాకప్పి ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో ట్రస్టు అధ్యక్షులు పజ్జూరి గోపయ్య, వాసవి క్లబ్ గాలక్సీ జనగామ జోన్ చైరనమన్ గందే వేణు, అధ్యక్షులు ఐత శ్రీకాంత్, తొడుపునూరి ప్రసాద్, పాండు, కాసాల సంతోష్‌కుమార్, గంగిశెట్టి మంజునాథ్, తడకమల్ల నర్సింహారావు, వాసవిక్లబ్ సభ్యులు తదితరులు కార్తిక్‌ను అభినందించారు.

## దుర్గామాత ఆలయానికి లక్షరూపాయల విరాళం



**చిల్పూర్, మే26 ప్రభాతవార్త :**
కొండాపూర్ దుర్గామాత ఆలయానికి షోడషపల్లి గ్రామ వాస్తవ్యులు గడ్డిరవి ఒకలక్ష రూపాయలు విరాళంగా అందించారు. ఈ కార్యక్రమంలో కొండాపూర్ గ్రామ సర్పంచ్ లొడెం రజిత రవీందర్, ఎంపీటీసీ మారబోయిన ఐలమ్మ ఎల్లయ్య, ఆలయ చైర్మన్ పసునూరి వెంకట్‌రెడ్డి, వైస్ చైర్మన్ గందెబోయిన రాజయ్య, కార్యదర్శి గుళ్ల ప్రకాష్, జోడుముంతల బుచ్చిరాములు, కొండ తిరుపతి పులికాషి రాజయ్య, ఇట్టబోయిన రవి, పులినర్సయ్య, గాలి ప్రవీణ్ పాల్గొన్నారు.

# ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

**-చైర్మన్‌గా డా.లవకుమార్‌రెడ్డి**

**- కార్యదర్శిగా కన్న పరశురాములు**

జనగామ, మే26 (ప్రభాతవార్త) :

ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జనగామ జిల్లా నూతన కమిటీ, కార్యనిర్వాహక వర్గం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈమేరకు ఎన్నికల అధికారిగా వ్యవహరించిన జిల్లా సహకార శాఖాధికారి కిరణ్‌కుమార్ ప్రకటన విడుదల చేశారు. 349మంది సభ్యులు గల జనగామ సొసైటీ ప్రెసిడెంట్గా జిల్లా కలెక్టర్ వ్యవహరిస్తారు. కాగా, శుక్రవారం జరిగిన ఎన్నికలలో చైర్మన్‌గా ప్రముఖ వైద్యుడు, ఐఎంఎ పూర్వ అధ్యక్షుడు డా.డి.లవకుమార్‌రెడ్డి, వైస్‌చైర్మన్‌గా స్థానిక వాణిజ్య ప్రముఖులు చాంబర్ ఆఫ్ కామర్స్ నాయకుడు పజ్జూరిగోవర్ధన్, కార్యదర్శిగా సీనియర్ జర్నలిస్టు సంఘ సేవకుడు కన్న పరశురాములు, కోశాధికారిగా ఉపాధ్యాయ సంఘ నాయకుడు కుర్రెముల యాదగిరి, రాష్ట్ర మేనేజింగ్ కమిటీ సభ్యునిగా విశ్రాంత ఉపాధ్యాయుడు మహ్మద్‌గౌస్, మోహియుద్దీన్ ఎన్నికయ్యారు. జిల్లా మేనేజింగ్ కమిటీ సభ్యులుగా బానాసి రజనీ, అల్లాడి ప్రభాకర్‌రావు, డా.పిట్టసత్యం, సి.ఉపేందర్‌రెడ్డి, గాదె క్యాథరిన్, పేర్వారం ప్రభాకర్, డా.ఎల్.లక్ష్మీనారాయణనాయక్, డా.చంద్రగిరి రాజమౌళి, క్రిష్ణజీవన్ బజాజ్ ఎన్నికయ్యారు. విజేతలను అభినందిస్తూ ఎన్నికల అధికారి ధ్రువపత్రాలను ప్రధానం చేశారు. పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థల నాయకులు నూతన కార్యవర్గ సభ్యులను అభినందించారు.






## రాష్ట్రంలోనే నంబర్‌వన్ స్థానంలో నిలిచిన ఎంసీహెచ్ ఆస్పత్రి



జనగామ రూరల్, మే26 (ప్రభాతవార్త) :

గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మినిస్ట్రీస్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ వారు ఇచ్చే లక్ష సర్టిఫికేషన్ జనగామ ఎంసీహెచ్ ఆస్పత్రి సొంతం చేసుకుంది. తెలంగాణ రాష్ట్రంలోనే నెంబర్ స్థానంలో జనగామ నిలవడం జరిగిందని, ఇందులో లేబర్‌రూమ్ ఆపరేషన్ థియేటర్ క్లీనినెస్ అండ్ హైజిన్ క్వాలిటీ ట్రీట్మెంట్ అందించడంలో రాష్ట్రంలోనే జనగామ నెంబర్‌వన్ స్థానాన్ని 93శాతం మెటర్నలిటీ లో లేబర్‌రూమ్‌లో 89శాతం మార్కులతో రాష్ట్రంలోనే నెంబర్‌స్థానంలో రావడం హర్షించదగిన విషయమని, ఇందుకు కృషిచేసిన వైద్యులు, సిబ్బందికి వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు అభినందనలు తెలియచేశారు. అదేవిధంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, జడ్పీచైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి, ఎమ్మెల్యేముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య, అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్‌కి ఆస్పత్రి బృందానికి అభినందనలు తెలియచేశారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన అర్జుల

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మాజీ పీఏసీఎస్ చైర్మన్ డైరెక్టర్ అర్జుల సుధాకర్‌రెడ్డి శుక్రవారం సందర్శించారు. నర్మెట మండలకేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పడిన కొనుగోలుకేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని అధికారులకు విన్నవించారు. రైతులు సకాలంలో వాహనాలు రాక ఇబ్బందులు పడుతున్నారని తెలుపగా ఏసీపీ దేవేందర్‌రెడ్డి, తహసీల్దార్ హరిప్రసాద్, ఎస్ఐ నరేష్ దృష్టికి తీసుకెళ్లి రైతులకు ఇబ్బంది తలెత్తకుండా వాహనాలను ఏర్పాటు చేయాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీవర్గీకరణ సాధన సదస్సుకు కదలిరావాలి



స్టేషన్‌ఘన్‌పూర్, మే26 (ప్రభాతవార్త) :

ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత కోసం జూన్ 4న హన్మకొండలో నిర్వహించే ఉమ్మడి జిల్లా సదస్సును జయప్రదం చేయాలని ఉమ్మడి జిల్లా ఎమ్మెస్పీ ఇన్‌చార్జి మంద కుమార్ మాదిగ పిలుపునిచ్చారు. డివిజన్‌కేంద్రంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వందరోజులలో ఎస్సీవర్గీకరణ చేస్తామని మాట ఇవ్వడం రిగిందన్నారు. ఇంతవరకు వర్గీకరణ చేయకుండా దళితులను మోసం చేసిందని మండిపడ్డారు. ఎస్సీ వర్గీకరణ కొరకు జరిగే సదస్సులో నియోజకవర్గంలోని ప్రతి కార్యకర్త జనసమీకరణ చేసి సదస్సుకు తరలించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు ఇనుముల నరసన్న, చాడ ఏలియా, నలిమెల నాగరాజు, గోవిందు ఇసాక్, శ్రీధర్, అనిల్, స్వామి, నవీన్, రాజు పాల్గొన్నారు.

## సోమన్న ఆలయంలో మంత్రి ఓఎస్‌డీ ప్రత్యేకపూజలు

పాలకుర్తి, మే26 (ప్రభాతవార్త) :



ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ సోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఓఎస్‌డీ రవీందర్‌రావు శుక్రవారం దర్శించుకుని ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు వారిని స్వామివారి శేషవస్త్రాలతో సన్మానించి ప్రసాదం అందచేశారు. ఈ కార్యక్రమంలో ఈవో బి.లక్ష్మీ ప్రసన్న, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రఘునాథపల్లి ప్రెస్‌క్లబ్ నూతన కమిటీ ఎన్నిక

**- అధ్యక్షులుగా మేకల రవీందర్**



రఘునాథపల్లి, మే26 (ప్రభాతవార్త) :

రఘునాథపల్లి మండల ప్రెస్‌క్లబ్ నూతన కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలకేంద్రంలోని ఏఎస్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన కమిటీ ఎన్నిక సమావేశంలో నూతన కమిటీని సీనియర్ జర్నలిస్ట్ ఎండి.దస్తగిరి పర్యవేక్షణలో రఘునాథపల్లి మండల అధ్యక్షుడుగా మేకల రవీందర్, ప్రధాన కార్యదర్శిగా బంద రవీందర్, కోశాధికారిగా సుంకరి శ్రీనివాస్ ఎన్నికయ్యారు. గౌరవ సలహాదారులుగా ఎండి.దస్తగిరి, ఆకుల మహేష్, నాసగోని శ్రీనివాస్, కొన్నె సతీష్ ఎన్నికయ్యారు. ఈసందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలపై పోరాడుతామని అన్నారు. పాత్రికేయులు రాసమల్ల రాజు, మొదుగు శ్రీనివాస్, కందుల అనిల్, చిట్యాల స్వామి, ఇమ్మడిశెట్టిన శివరాం, బొల్లం రంజిత్, రాసమల్ల యాకస్వామి, దుబ్బాక అజిత్‌గౌడ్, రాసమల్ల మల్లేశ్, చెరుకు జగన్ పాల్గొన్నారు.

## వరి ధాన్యాన్ని పరిశీలించిన బిజెపి నాయకులు



చెన్నారావుపేట, మే 26, (ప్రభాతవార్త)

మండల కేంద్రంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని భారతీయ జనతా పార్టీ ఇంచార్జి గటిక అజయ్‌కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవడం జరిగింది. రైతులు మాట్లాడుతూ గత నెల రోజులగా వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో ఫోసి, ఎప్పుడు వర్షం పడుతుందో తెలియక బిక్కుమంటూ గడపాల్సి వస్తుందని వాపోయారు. కొనుగోలు కేంద్ర నిర్వాహకులను ప్రశ్నించగా ట్రాన్స్పోర్ట్ సమస్య ఉందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ శేఖర్, బిజెవైఎం అధ్యక్షుడు రాజు, శక్తి కేంద్రం ఇచంఆర్జి వీరమల్ల మహేందర్, బూత్ ఇంచార్జి రాజ్‌కుమార్, డి.శ్రీనివాస్, లచ్చానాయక్, దారావత్ బాలు, సీనియర్ నాయకులు వనపర్తి మల్లయ్య, లక్ష్మీనర్సయ్య, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## లక్నోలో జరిగే క్రీడలకు సాంకేతిక నిపుణిగా ఎన్నికైన మనోజ్‌కుమార్

జనగామ, మే26 (ప్రభాతవార్త) :



ఈనెల 28నుంచి 30వరకు ఉత్తరప్రదేశ్‌లోని లక్నోలో జరిగే కేలో ఇండియా యూనివర్శిటీ క్రీడలకు గంగిశెట్టి మనోజ్‌కుమార్ సాంకేతిక నిపుణిగా అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియాచే నియమింపబడ్డారు. వీరి నియామకం పట్ల జనగామ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు పెద్దవెంకటనారాయణగౌడ్, కోశాధికారి ఆవుల అశోక్, నిర్వహణ కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, అసోసియేషన్ ప్రతినిధులు వాసు, రంజిత్, సురేష్, గజ్జెల్లి రాజు, సుధారాణి, కిరణ్ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా మనోజ్‌కుమార్ మాట్లాడుతూ తన నియామకంపట్ల సహకరించిన రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు స్టాన్లీజోన్స్, సారంగపాణిలకు కృతజ్ఞతలు తెలిపారు.

## మట్టి తరలిస్తున్నవారిపై చర్యలు తీసుకోవాలి

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



జనగామ మండలం చీటకోడూరు గ్రామంలోని రామప్ప కుంట నుంచి అక్రమంగా మట్టి తరలిస్తున్న వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని గ్రామ రైతులు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా రైతులు మాట్లాడుతూ చీటకోడూరు రామప్పదేవాలయం సమీపంలో నిర్మించిన ఫేజ్2 చెక్ డ్యాం నాణ్యత లేకుండా కట్టడంతో సైడ్ బర్మ్ తెగిపోయింది. కాంట్రాక్టర్ తెగిపోయిన కట్టను మళ్లీ కట్టేందుకు రామప్పకుంట నుంచి అక్రమంగా మట్టిని తరలిస్తున్నాడని, ఎలాంటి అనుమతులు లేకుండా చేస్తున్న మట్టి తరలింపుపై విచారణ చేసి బాధ్యులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో రైతులు సాదం మదన్‌మోహన్, బాల్నె ఉమాపతి, రావుల రఘు, బాల్నె ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# శానిటేషన్ పనుల పరిశీలన

*భూపాలపల్లి, మే26, ప్రభాతవార్త*

భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలో చేపడుతున్న శానిటేషన్ పనులను శుక్రవారం మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం శానిటేషన్ పనులపై ప్రత్యేక కార్యక్రమంను చేపట్టి పారిశుద్ధ్య పనులను చేపట్టాలన్నారు. దోమల నివారణకు చర్యలు, సైడు కాల్వలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయటం, రోడ్లపై గల చెత్తచెదారంను తొలగించటం వంటి పనులను చేపట్టాలని సూచించారు. భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని 30 వార్డులలో సీఎం కేసిఆర్, పురపాలక శాఖ మంత్రి కేటిఆర్, ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి ఆదేశాల మేరకు సానిటేషన్ స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రాం నిర్వహించాలని ఆదేశించారు. ఇందులో భాగంగా శుక్రవారం మున్సిపాలిటి పరిధిలోని 21,03వ వార్డులు హనుమాన్‌నగర్, సిఆర్‌నగర్, బాంబులగడ్డలలో శనివారం శానిటేషన్ పనులను పరిశీలన చేశారు. వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, కమీషనర్ అనిల్‌కుమార్, కౌన్సిలర్‌లు జక్కం రవికుమార్, పిల్లలమర్రి శారదనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# కార్మిక సంఘాల ఐక్యతతో మెరుగైన వేతన ఒప్పందం

*భూపాలపల్లి, మే26, ప్రభాతవార్త*



జాతీయ కార్మిక సంఘాల ఐక్యత మూలంగా మెరుగైన వేతన ఒప్పందం సాధించటం జరిగిందని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు అన్నారు. భూపాలపల్లి ఏరియాలోని కేటికే 5వ గని, ఏరియా ఆసుపత్రిలో శుక్రవారం బ్రాంచీ అద్యక్షుడు తొగరి శ్రీనివాస్, కార్యదర్శి కంపేటి రాజయ్య అద్యక్షతన నిర్వహించిన గేట్ మీటింగ్‌లో మాట్లాడారు. 11వ వేతన ఒప్పందంలో 19 శాతం పెరుగుదలతో పాటు 24 శాతం అలవెన్స్‌ల పెరుగుదలతో పాటు ఇతర అలవెన్స్‌లు 85 శాతం పెరిగాయన్నారు. దిగిపోయిన కార్మికులకు పెన్షన్ మెడికల్ స్కీం సవరించుకోవాలని సీఐటియు చేసిన కృషిని పెన్షన్ ట్రస్ట్ బోర్డులో చర్చించుటకు నిర్ణయం తీసుకుందన్నారు. కోలిండియాలో అమలు చేస్తున్న పలు విషయాలను సింగరేణిలో అమలు చేయాలని డిమాండ్ చేయగా లెటర్ రాస్తామని హామీ ఇవ్వటం జరిగిందని అన్నారు. ఈ క్రమంలో సింగరేణి కార్మికులకు వేజ్‌బోర్డులో పెరిగిన వేతనాలు జూన్, లేదా జూలై మాసం నుండి అమలు చేయటం జరుగుతుందని, ఏరియర్స్ విషయంలో త్వరలో ప్రకటన చేసేందుకు ఆయా కంపనీలు ముందుకు వచ్చాయన్నారు. ఈ సమావేశంలో నాయకులు ఏసుబాబు, ఉమ, స్వేత తదితరులు పాల్గొన్నారు.

# అసిస్టెంట్ కలెక్టర్‌గా విధుల్లో చేరిన ఉమాశంకర్‌ప్రసాద్

*భూపాలపల్లి, మే26, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు అసిస్టెంట్ కలెక్టర్‌గా ఉమాశంకర్‌ప్రసాద్ శుక్రవారం పదవి భాద్యతలు చేపట్టారు. 2022 బ్యాచ్‌కు చెందిన ఉత్తరప్రదేశ్ రాష్ట్రంకు చెందిన ఉమాశంకర్‌ప్రసాద్‌ను అసిస్టెంట్ కలెక్టర్‌గా నియమించగా విదుల్లో చేరారు. శుక్రవారం సమావేశ మందిరంలో అసిస్టెంట్ కలెక్టర్‌ను జిల్లా అదనపు కలెక్టర్ టిఎస్ దివాకర జిల్లా అదికారులకు పరిచయం చేశారు. జిల్లా అధికారులు వారు నిర్వహిస్తున్న శాఖలు సంబందించిన వివరాల సమాచారంను వివరించారు. ఏడాది కాలం పాటు ప్రోబేషనరిలో శిక్షణలో భాగంగా జిల్లాలో విధులు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి శ్రీనివాస్, సీఈఓ విజయలక్ష్మి, సీపీఓ సామ్యూల్, డిఆర్‌డిఓ పురుషోత్తం, డిపిఆర్‌ఓ శ్రీధర్, డిఏఓ విజయభాస్కర్, డిపిఓ ఆశాలత, హార్టికల్చర్ ఆఫీసర్ సంజీవరావు, డిప్యూటి సీఈఓ రఘువరన్, డిఎల్‌పిఓ సుధీర్ పాల్గొన్నారు.



# పరిహారం అందినా చేతికి రాలేదు...!

## అందోళన వ్యక్తం చేస్తున్న రైతులు

*నడికూడ,ప్రభాతవార్త:*

పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అందించిన నష్టపరిహారం చెక్కులు బ్యాంక్‌లో పాస్ కాలేదని హన్మకొండ జిల్లా నడికూడ మండలంలోని ముస్త్యాలపల్లి గ్రామంలో పలువురు రైతులు ఆందోళన వ్యక్తం చేశారు.వారి భాదను మీడియా ముందు వెల్లడిస్తూ గత సంవత్సరం వడగండ్ల వానకు పంటలు పాడవగా రైతులు పరిహారం కోసం సంవత్సరం పాటు ఎదురుచూశామని తెలిపారు.ప్రభుత ం ద్వారా పరిహారం అందినా చేతికి మాత్రం రాలేదని రైతులు ఆవేదన చెందుతున్నారు.చెక్కులపై అకౌంట్ నంబర్లు తప్పుగా ఉండడంతో బ్యాంక్‌లో పాస్ కాలేదని అధికారుల దృష్టికి తీసుకెళ్ళగా చెక్కులు వాపస్ తీసుకొని వెళ్ళారని ఇప్పటికీ నెల రోజులవుతున్నా ఇప్పటి వరకు చెక్కులు రాలేదని ఎవరూ స్పందించడం లేదని వారు ఆరోపిస్తునా న్నరు. ఉన్నతాధికారులు పట్టించుకొని వారికి న్యాయం చేయాలని వారు కోరుతున్నారు.

# రెండవ రోజు న్యాక్ బృందం పర్యటన

*ఎడ్యుకేషన్ కేయూ, మే26 ప్రభాతవార్త :*

వివిధ విభాగాలతోపాటు కామన్ ఫెసిలిటీస్ అయిన స్పోర్ట్స్ బోర్డు, హెల్త్ సెంటర్ వివిధ సెల్‌లను న్యాక్ బృందం శుక్రవారం పర్యటించారు. అదేవిధంగా విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థులతో విద్యార్థుల తల్లిదండ్రులతో, నగర ప్రముఖులతో బోధన, బోధనేతర ఉద్యోగులతో ముచ్చటించినట్లు రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు తెలిపారు.

# చర్చ్ గోల్డెన్‌జూబ్లీ 50వేల విరాళం

*స్టేషన్‌ఘన్‌పూర్, మే26 ప్రభాతవార్త :*



డివిజన్ కేంద్రంలోని నిర్మల మాత చర్చ్ 50సంవత్సరాల పూర్తయిన సందర్భంగా నిర్వహిస్తున్న గోల్డెన్ జూబ్లీ వార్షికోత్సవాలలో భాగంగా టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర శుక్రవారం చర్చ్ ఫాదర్ థామస్ కిరణ్‌ను కలిసి వార్షికత్సోవానికి 50వేలు విరాళం అందచేశారు. వార్షికోత్సవ కార్యక్రమానికి కావాల్సిన ఏర్పాట్లకు తగిన సాయం చేస్తానని ఆమె భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు లింగాజి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కీసర దిలీప్‌రెడ్డి, , క్రాంతి, చింత ఎల్లయ్య, వెంకటయ్య, నాగయ్య, మారపాక వసంత పాల్గొన్నారు.

# మహిళ మెడలోని గొలుసు చోరీ

*లింగాలఘణపురం, మే26 ప్రభాతవార్త :*



మండలంలోని పటేల్‌గూడెంగ్రామంలో శుక్రవారం తెల్లవారుజామున బండ సోమలక్ష్మీ అనే మహిళ ఆరుబయట నిద్రిస్తుండగా గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తులు తన మెడలో ఉన్న పుస్తెలుతాడును అపహరించినట్లు బాధితురాలు తెలిపింది. వారు మెడలోని తాడును లాగడంతో మేల్కొన్న సోమలక్ష్మీ కేకలు వేయగా చుట్టుపక్కల వారు వారిని వెంబడించినా పారిపోయినట్లు తెలిపారు. కాగా, పుస్తెలుతాడు విలువ రూ.1.75లక్షలు (3.5గ్రాములు) ఉంటుందన్నారు. సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

# ప్రశాంతంగా టీఎస్ఐసెట్ మొదటిరోజు పరీక్ష

*ఎడ్యుకేషన్ కేయూ, మే26 ప్రభాతవార్త :*

2023-24విద్యాసంవత్సరానికి ఎంబీఎ/ఎంసీఏ కోర్సులలో ప్రవేశాల కొరకు నిర్వహిస్తున్న టీఎస్ఐసెట్ 2023 ఆన్‌లైనన ప్రవేశ పరీక్ష మొదటిరోజు తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆచార్య లింబాద్రి టీఎస్ఐసెట్ -2023చైర్మన్, విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్యతాటికొండ రమేష్ పరీక్షపత్రి సెట్, పాస్వర్డ్‌ను రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు, కన్వీనర్ పి.వరలక్ష్మి సమక్షంలో విశ్వవిద్యాలయంలోని టీఎస్ఐసెట్ 2023కార్యాలయంలో విడుదల చేశారు. రెండు సెషన్‌లలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో ఎంపికచేసిన 20ప్రాంతీయ కేంద్రాల్లో 37968మంది విద్యార్థులు ప్రవేశ పరీక్షకు నమోదు చేసుకోగా 35273మంది ప్రవేశ పరీక్షకు హాజరయ్యారు. 93శాతం హాజరు నమోదు అయ్యింది. మొత్తం మొదటిరోజు పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు కన్వీనర్ ఆచార్య వరలక్ష్మి తెలిపారు. 2023-24విద్యాసంవత్సరానికి ఎంబీఎ/ఎంసీఎ కోర్సులలో ప్రవేశాల కోసం నిర్వహిస్తున్న టీఎస్ఐసెట్ 2023 ప్రవేశ పరీక్ష మొదటిరోజు వరంగల్, నర్సంపేట ప్రాంతీయ కేంద్రాల్లో 4508మంది విద్యార్థులు ప్రవేశ పరీక్షకు నమోదు చేసుకోగా, 4195ప్రవేశ పరీక్షకు హాజరయ్యారు. 93శాతం హాజరు నమోదు అయ్యింది.

# దొంగలపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

*రఘునాథపల్లి, మే26 ప్రభాతవార్త :*

వేసవిలో దొంగలపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జనగామ రూరల్ సీఐ సంతోష్ తెలిపారు.శుక్రవారం మండలంలోని వెల్ది, అశ్వరావుపల్లి, జాఫర్‌గూడెం, ఖిలాషాపురం గ్రామాలలో ఆయన ఇటీవల జరుగుతున్న దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వేసేవి కాలంలో ఆరుబయట నిద్రిస్తున్న సమయంలో బంగారు ఆభరణాలను జాగ్రత్తపరచుకోవాలని సూచించారు. గ్రామాలలో ఎవరైనా అనుమానితుల కనపడితే స్థానిక పోలీస్‌స్టేషన్‌లో కానీ 100కానీ లేదా పోలీస్‌స్టేషన్‌లో మొబైల్ నెంబర్ 8712685211 / 8712685035 సమాచారం అందించాలని కోరారు.

# రాష్ట్రపతిని ఆహ్వానించకపోవడం దళితులను అవమానపరిచినట్టే

మహబూబాబాద్, మే26, (ప్రభాతవార్త)

నూతన పార్లమెంట్ భవన ప్రారంభోత్స వానికి భారత దేశ ప్రథమ పౌరురాలు, రాష్ట్రపతి ద్రౌపదిముర్మును ఆహ్వానించకపోవడం దళితులందరిని అవమానపరిచినట్టే అని టిపిసిసి ఎస్టి సెల్ రాష్ట్ర కార్యదర్శి గుగులోతు వెంకట్‌నాయక్ అన్నారు. శుక్రవారం టిపిసిసి ఎస్టి సెల్ చైర్మన్ డాక్టర్ బెల్లయ్యనాయక్ ఆదేశాల మేరకు బాబు జగ్జీవన్‌రాం విగ్రహానికి పూలమాలలు వేసి నల్లబ్యాడ్జిలతోనిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రపతిని ఆహ్వానించకపోవడం ప్రధాని మోదీ రాజ్యాంగవ్యవస్థలను గౌరవించకపోవడమేనని, దేశంలోని ఆదివాసి గిరిజన ప్రజానికాన్ని అవమనపరుచడమేనని ఆయన ఆరోపించారు. భారత రాష్ట్రపతి, రాజ్యసభ, లోక్‌సభ పార్లమెంట్ వ్యవస్థలో అంతర్భాగమని, అటువంటప్పుడు రాష్ట్రపతిని పార్లమెంట్ భవన



ప్రారంభోత్స వానికి ఆహ్వానించకపోవడం బిజెపి ప్రభుత్వ దురుద్దేశమేనని విమర్శించారు. ఇటీవల కాలంలో యాక్సిడెంట్‌లో రాష్ట్రపతి భర్త, కుమారుడు మరణించగా అగ్రకుల అహంకార పరిపాలన సాగిస్తున్న బిజెపి ప్రభుత్వం ద్రౌపదిముర్మును విడవరాలిగా చూస్తూ కార్యక్రమానికి ఆహ్వానించకపోవడం బిజెపి మనువాద సిద్ధాంతానికి అద్దంపడుతుందని, మనుధర్మ రాజ్యాంగాన్ని ఈ దేశంలో అమలుపరుచాలని చూస్తుందని బిజెపి పాలనపై ధ్వజమెత్తారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలే బిజెపికి తగిన బుద్ధిచెబుతారని హెచ్చరించారు.

అంతేగాకుండా ఈనెల 28న రాష్ట్రపతి ద్రౌపది ముర్మును ఆహ్వానించి ఆమె చేతుల మీదుగా పార్లమెంట్ భవనాన్ని ప్రారంభించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రారంభోత్స వ కార్యక్రమాన్ని ఇతర పార్టీలతో కలిసి బైకాట్ చేస్తామని హెచ్చరించారు. కాగా ఈ నిరసన కార్యక్రమానికి ఎమ్మార్పిఎస్ జాతీయ కార్యదర్శి గుగ్గిళ్ల పీరయ్య మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఒబిసి పట్టణ అధ్యక్షుడు లింగాల వీరభద్రం, నాయకులు ప్రసాద్, మాజీ పట్టణ అధ్యక్షుడు ముల్లంగి ప్రతాప్‌రెడ్డి, ఎన్నమల్ల వెంకటస్వామి, ఒబిసి మండల అధ్యక్షుడు పుణ్యమూర్తి ఐలయ్య, శంకర్‌నాయక్, ఖలీల్‌పాషా, యాకుబ్‌పాషా, నరేష్, బాలాజీ, కొత్త యుగేందర్‌రెడ్డి, నర్సయ్య, చారి, గుగులోతు శ్రీను, భూక్య లాలు తదితరులు పాల్గొన్నారు.

# మానుకోటలో వాహన తనిఖీలు



మహబూబాబాద్, మే26, (ప్రభాతవార్త)

జిల్లాకేంద్రంలోని నెహ్రూసెంటర్‌లో ట్రాఫిక్ ఎస్సై వి.భద్రునాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం వాహన తనిఖీలు చేపట్టారు. ఎర్రటి ఎండలో సైతం ట్రాఫిక్ సిబ్బంది వాహనాలు తనిఖీ చేస్తూ పత్రాలు సరిగా ఉన్నాయో లేవో అని, డ్రైవింగ్ లైసెన్స్ తదితర పత్రాలు సరిగ్గా ఉన్నాయో లేవో చూసి వాహనాలను పంపిస్తున్నారు. సరైన ప్రతాలు లేని వాహనాలకు జరిమానాలు విధించారు. జిల్లాకేంద్రంలో నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి ప్రజలు, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు సక్రమంగా పాటిస్తున్నారు. ఈమధ్య కాలంలో పట్టణంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోలేదని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎస్సై మాట్లాడుతూ.. ప్రతి వాహనదారుడు తమ వెంట వాహన పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్, వాహన ఇన్సూరెన్స్, టూవీలర్ వారు తప్పకుండా హెల్మెంట్‌ను వాడాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడుపరాదని సూచించారు. అదే విధంగా చిన్నపిల్లలకు వాహనాలు ఇవ్వొద్దన్నారు. తమ వాహనాలపై పెండింగ్ చలానాలు ఉంటే వాటిని మీసేవా, ఆన్‌లైన్‌లో చెల్లించి ట్రాఫిక్ సిబ్బందికి సహకరించాలని కోరారు. ఇటీవల ఎస్పి శరత్‌చంద్రపవార్ ట్రాఫిక్ సిబ్బందికి ఎండ నుండి ఉపశమనం పొందేందుకు గొడుగు, కూలింగ్‌గ్లాస్, వాటర్ బాటిల్లు ఇవ్వడం వల్ల మేము ఎండలో సైతం విధులు నిర్వహిస్తున్నామన్నారు. అ ఈ కార్యక్రమంలో సిబ్బంది జి.రాంచంద్రు, డి.రాంచంద్రు పాల్గొన్నారు.



మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

## మాజీ ఎంపిపికి త్రుటిలో తప్పిన ప్రమాదం

మరిపెడ, మే26, (ప్రభాతవార్త)



మరిపెడ మండల మాజీ ఎంపిపి గుగులోతు వెంకన్నకు పెనుప్రమాదం తప్పింది. వివరాల్లోకి వెళితే శుక్రవారం మిర్యాలగూడెంలోని తన బంధువుల ఇంట్లో జరిగే వివాహ వేడుకకు ఇన్నోవా వాహనంలో తన కుటుంబ సభ్యులతో వెళ్తున్న క్రమంలో మండలంలోని బుర్హాన్‌పురం గ్రామ శివారు రైతువేదిక సమీపంలోకి రాగానే కారు ముందు టైరు బర్స్ట్ అయి రోడ్డుపక్కనే ఉన్న పోలంలోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో ఎవరికి ఎలాంటి ప్రమాదం జరుగలేదు. దీంతో కుటుంబ సభ్యులతోపాటు బంధుమిత్రులు ఊపిరిపీల్చుకున్నారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే రెడ్యానాయక్ సంఘటనా స్థలానికి చేరుకొని ఆరాతీశారు. వెంకన్నను ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట జిల్లా గ్రంథాలయ సంస్థచైర్మన్ గుడిపూడి నవీన్‌రావు, ఎంపిపి గుగులోతు అరుణరాంబాబు, జెడ్పిటిసి తేజావత్ శారదరవీందర్, డాక్టర్ గుగులోతు రవి, మాజీ ఒడిసిఎంఎస్ చైర్మన్ కుడితి మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లు వెంటనే చేపట్టాలి

కురవి, మే26, (ప్రభాతవార్త)



మండలంలోని ఐకెపి సెంటర్‌లలో ధాన్యం కొనుగోళ్ల వెంటనే నిర్వహించాలని రైతుసంఘం రాష్ట్రకమిటీ సభ్యులు నల్లపు సుధాకర్, జిల్లా నాయకులు మలేడి కోటయ్యలు ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం నాయకులు, రైతులతో కలిసి ధాన్యపు రాశులను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. సుమారు 45రోజులు కావోస్తున్నా ఇంతవరకు ధాన్యం కొనుగోలు చేయకపోవడం బాధాకరం అన్నారు. 1,2రోజుల్లో ధాన్యాన్ని కేంద్రాల నుండి తరలించకపోతే రైతులతో కలిసి పెద్దఎత్తున ఆందోళన చేపడుతామన్నారు. తగరం చిన్నవెంకయ్య, తిరుపతయ్య, మోహన్‌రెడ్డి, కిషన్, వీరన్న, రమేష్, వెంకన్న మరికొంతమంది రైతులు చేసేదేమి లేక ప్రైవేట్ వ్యక్తులకు అడ్డికిపావుశేరు అమ్ముకోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాల ప్రారంభ సమయంలో చివరి గింజ వరకు కొంటామని, గిట్టుబాటు ధర కల్పించడం జరుగుతుందని ప్రగల్భాలు పలికిన నాయకులు ఇప్పుడు ఏం చేస్తున్నారని ధ్వజమెత్తారు. పంట నష్టపోయిన రైతులకు వెంటనే పరిహారం అందించాలని డిమాండ్ చేశారు.

## టిడిపి రాష్ట్ర కార్యదర్శిగా రాజునాయక్

మహబూబాబాద్, మే26, (ప్రభాతవార్త)



తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యదర్శిగా అజ్మీర రాజునాయక్ రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్‌కు, ఇతర నాయకులుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణలో టిడిపి పార్టీ బలోపేతానికి తనవంతు కృషిచేస్తానని అన్నారు. తెలంగాణలో టిడిపి పార్టీకి ఆయన చేసిన సేవలను గుర్తించి రెండవసారి రాష్ట్రకార్యదర్శిగా రాజునాయక్ కావడంతో మాజీ పార్లమెంట్ కార్యదర్శి ప్రేమ్‌చంద్‌వ్యాస్, మాజీ ఉపాధ్యక్షుడు రంజిత్‌కుమార్, జిల్లా నాయకులు , కార్యకర్తలు, అభిమానులు అభినందనలు తెలుపుతూ సంబరాలు చేసుకున్నారు.

## కొనసాగుతున్న విఓఏల నిరవధిక సమ్మె

గార్ల, మే26 (ప్రభాతవార్త)

తెలంగాణ ఐకెపి విఓఏ ఉద్యోగుల సంఘం సిఐటియు మండల కమిటి ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మె కొనసాగుతుంది. మండల కేంద్రంలోని నెహ్రూసెంటర్‌లో చేస్తున్న నిరవధిక సమ్మె శిబిరంలో 40వరోజుకు చేరుకున్న నిరవధిక సమ్మెలో భాగంగా శుక్రవారం విఓఏలు ముగ్గులువేసి నిరసన తెలిపారు. ఈకార్యక్రమంలో సిఐటియు మండల కన్వినర్ కందునూరి శ్రీనివాస్ మాట్లాడుతు రాష్ట్రంలో గ్రామీణప్రాంతాలలో పేదమహిళల ఆర్థికఅభివృద్ధికి పొదుపు సంఘాలను సమన్వయం చేస్తు విఓఏలు నిరంతరం కృషిచేస్తున్నారన్నారు. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రజాసంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో విజయవంతం చేయడానికి విఓఏల కృషి ఎంతగానో ఉందని అటువంటి విఓఏల సమస్యలను పరిష్కరించాలని గత 40రోజులుగా సమ్మెచేస్తున్నా ప్రభుత్వం పట్టించకోకుండా సమస్యల పరిష్కారం కోసం చర్యలు చేపట్టకుండా కాలయాపన చేస్తుందని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం కనికరించి విఓఏ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈకార్యక్రమంలో విఓఏలు చింత మౌనిక, మోడెంవినోద, తాళ్ళూరి కల్పన, అరుణ, అనిత, సునిత, వెంకటలక్ష్మీ, వీరలక్ష్మీ, చంద్రకళ, సరోజ, విజయ, శారద, జ్యోతి, ఉమా, సురేష్, విజయ్‌కుమార్, మనోహర్, సైదులు, తదితరులున్నారు.

## బాధ్యతగా విధులు నిర్వహించాలి



మరిపెడ, మే26, (ప్రభాతవార్త)

గ్రామాలలో విధులు నిర్వహిస్తున్న వీఆర్ఏలు బాధ్యతగా పనిచేయాలని డోర్నకల్ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ అన్నారు. శుక్రవారం మండల వీఆర్ఏల సంఘం మండల అధ్యక్షుడు తూళ్ల హుస్సైన్ ఆధ్వర్యంలో సిఎం కేసీఆర్ వీఆర్ఏలను క్రమబద్దీకరిస్తున్నందున ఎమ్మెల్యే రెడ్యానాయక్ నివాసగృహం ఉగ్గంపల్లిలోని మంచతండలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామాలల్లో వీఆర్ఏల పాత్ర క్రియాశీలకమైందన్నారు. ఇటు అధికారులకు, అటు ప్రజలకు మధ్య వారధిగా నిలబడి నిష్పక్షపాతంగా సేవలందించాలన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏలు ఎస్.కె బాబుమియా, జానీ, సుధాకర్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితాపై సమీక్ష

మహబూబాబాద్ నెహ్రూసెంటర్, మే26, (ప్రభాతవార్త)



మహబూబాబాద్ మండలంలోని ఓటర్లకు సంబంధించి కొత్త ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పులు తదితర అంశాలపై తహశీల్దారు కార్యాలయంలో రాజకీయ పార్టీలతో కలిసి ఆర్డివో కొమురయ్య సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు ఇమ్మానుయేల్, ఎన్నికల అధికారులు, రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సబ్సిడిపై పచ్చిరొట్ట విత్తనాలు



మహబూబాబాద్, మే26, (ప్రభాతవార్త)

పట్టణంలోని ప్రాథమిక రైతుసేవా కేంద్రం నందు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ గుండా రాజశేఖర్ రైతులకు సబ్సిడీపై పచ్చిరొట్ట విత్తనాలు జీలుగ, జనుమును శుక్రవారం అందజేశారు. అనంతరం సమితి మండల కోఆర్డినేటర్ తేళ్ల శ్రీనివాస్, పిఎసిఎస్ చైర్మన్ నాయిని రంజిత్, మండల వ్యవసాయ అధికారి తిరుపతిరెడ్డితో కలిసి ఆయన మాట్లాడుతూ.. పచ్చిరొట్ట విత్తనాలు పంటలకు బలాన్ని ఇవ్వడంతో నాణ్యమైన అధిక దిగుబడులు పొందవచ్చన్నారు. దీనిద్వారా రసాయనిక ఎరువులు వాడటం తగ్గించడం వలన పెట్టుబడులు తగ్గుతాయన్నారు. 30కిలోల జీలుగు బస్తా ధర సబ్సిడిపోను రైతువాటా రూ. 843, 40కేజిల జనుముధర సబ్సిడిపోను రైతువాటా 1225గా ఉందని తెలిపారు. మహబూబాబాద్ మండలంలో 600క్వింటాళ్ల జీలుగు, 150క్వింటాళ్ల జనుము అందుబాటులో ఉందని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు లూనావత్ అశోక్‌కుమార్, ప్రమోద్, రైతులు పాల్గొన్నారు.

# బ్రతికున్న వారికి రాని పెన్షన్..! చనిపోయిన వారికి యదేచ్ఛగా వస్తున్న వైనం ?

**దంతాలపల్లి, మే26, ప్రభాతవార్త**



మండలంలోని గున్నెపెల్లి గ్రామంలో గత వారం రోజుల క్రితం చనిపోయిన వారి పెన్షన్‌లు కాజేస్తున్నారని కలెక్టర్‌కు పిర్యాదు చేసిన విషయం మరువకముందే ఇదే గ్రామంలో వితంతువుగా జీవిస్తున్న మద్దుల పూలమ్మ నేటికి పెన్షన్ రాకపోవడం శోచనీయం అన్నారు. అయితే గత 10సంవత్సరాల క్రితం తన భర్త సోమయ్య చనిపోయినప్పటికీ వితంతువుగా జీవిస్తున్న పూలమ్మ వితంతు పెన్షన్ కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగగా గత ఐదు నెలల క్రితం పెన్షన్ మంజూరైనట్టు పెన్షన్ కార్డు కూడా మంజూరైంది. అయితే అట్టి పెన్షన్ నేటికి అధికారులు మంజూరు చేయక పోవడంతో ఆమె తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుంది. రాష్ట్రప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా వితంతువులకు, వృద్ధులకు, వికలాంగులకు పెన్షన్‌లు ఇస్తున్నప్పటికీ ఈ గ్రామంలో 300మంది లబ్ధిదారులు ఉన్నారు. ఇదే గ్రామంలో దాదాపు 30మంది మరణించగా వారిపేర్ల మీద పెన్షన్‌లు తీసుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నా ఆమెకు పెన్షన్ అందకపోవడంతో ఆమె గ్రామపంచాయతీ ఎదుట గగ్గోలు పెట్టారు. ఇట్టివిషయంపై కార్యదర్శులను వివరణ కోరగా పూలమ్మకు భూమి ఉందనే నేపంతో పెన్షన్ ఇవ్వడంలేదని తెలిపారు. వెంటనే అధికారులు వివరాలు సేకరించి ఆమెకు పెన్షన్ మంజూరు చేయాలని కోరుకుంటున్నారు.

# తొర్రూరు వార్త

## అన్నధాత ట్రస్టు కమిటీ సభ్యులుగా సందీఫ్ పటేల్

**నెల్లికుదురు, మే 26, ప్రభాతవార్త**



కాళేశ్వరం మున్నూరుకాపు నిత్య అన్నధాత ట్రస్టు ఫండ్ రేసింగ్ కమిటీ సభ్యులుగా మండలంలోని మేచరాజుపెల్లి గ్రామానికి చెందిన కొమ్మినేని సందీఫ్ పటేల్‌ను నియమించినట్లు ట్రస్టు వైస్ చైర్మేన్ చింతపండు మహేందర్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ట్రస్టు సభ్యులుగా ఎన్నికైన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ....సందీఫ్ పటేల్ మాట్లాడుతూ.....తనపై నమ్మకం ఉంచి ట్రస్టులో చోటు కల్పించడం పట్ల సంతృప్తం వ్యక్తం పరుస్తూ,ట్రస్టు బలోపేతానికి తాము శాయశక్తుల కృషి చేస్తామన్నారు.తనకు అవకాశం కల్పించిన ట్రస్టు అధ్యక్ష, కార్యదర్శులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

# మండలమైతే ఇచ్చారు,అభివృద్ధి మరిచారు : కాంగ్రేస్

**ఇనుగుర్తి, మే 26, ప్రభాతవార్త**



ఇనుగుర్తి మండలం కావాలనే ప్రజల కోరికమేరకు ప్రభుత్వం ప్రజల సౌకర్యార్థం నూతన మండలం ఇనుగుర్తిని మంత్రులచే అట్టహాసంగా ప్రారంభించి ఆరు నెలలౌతున్నప్పటికి అభివృద్ధికి మాత్రం నోచుకోవడం లేదని మండలంలోని చిన్ననాగారం గ్రామానికి చెందిన కాంగ్రేస్ పార్టీ నాయకులు,వార్డు సభ్యులు బైరు శ్రీనివాస్ గౌడ్, గ్రామశాఖ అధ్యక్షులు తమ్మనపల్లి సతీష్, కొయ్యేటి పృథ్వీరాజ్,బైరు వేణు, రాజేష్, మర్ద హరి, కృష్ణలు ప్రభుత్వ తీరుపై ఆరోపిస్తున్నారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ.... నూతనంగా మండలాన్ని ఏర్పాటు చేసెటప్పుడు మానుకోట ఎంపి, ఎమ్మెల్యే ఎంతో అభివృద్ధి చేస్తామని అన్నారని, కాని వారి మాటలు నీటిమూటలుగానే నేటి వరకు మిగులాయన్నారు. ఇప్పటికైన మండలంలో ఎంపిడిఓ,పోలీస్, 2024లో ప్రభుత్వ జూనియర్ కళాశాలను, అస్పత్రికి అప్‌గ్రేడ్ చేయాలని డిమాండ్ చేశారు.తాత్కాలిక భవనంలో తహాశీల్దార్ కార్యాలయం అరకొర సిబ్బందితో నత్తనడుక నడుస్తున్నాయన్నారు. ఎంపి, ఎమ్మెల్యేలు స్పందించి మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలన్నారు.

## చర్యలు తీసుకునే దాక పోరాడుతాం

**నెల్లికుదురు, మే 26, ప్రభాతవార్త**



మండలంలోని నల్లగుట్టతండ శివారులో ఉన్న క్రషర్‌మిల్లుపై అధికారులకు చర్యలు తీసుకునేంతవరకు పోరాటం చేస్తామని మండలంలోని రత్తిరాంతండ పిఏసిఎస్ డైరెక్టర్ బాలాజీ నాయక్ అన్నారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ....క్రషర్‌తో చుట్టుపక్క రైతులకు ఇబ్బందులు అవుతున్నాయన్నారు. కోర్టు నిబంధనలు పాటించడకుండా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బానోతు రమేష్, మాము, మీటియా, సోనా,మాలి,శ్రీరామ్,తోరియా, రామచంద్రుతోపాటు పలువురు పాల్గొన్నారు.

# మండలాన్ని అభివృద్ధి చేస్తా

**తొర్రూరు రూరల్, మే 26, ప్రభాతవార్త**



దుర్గామాత ఆశీస్సులతో మండలాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తానని జెడ్పిఫ్లోర్‌లీడర్ మంగళపల్లి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండలంలోని కర్కాల గ్రామంలో దుర్గామాత గుడి నిర్మాణానికి గ్రామస్థులతో కలసి శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సిడిఎఫ్ నిధుల నుండి రూ.5లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు. మంత్రి ఆదేశాల మేరకు గుడినిర్మాణానికి గ్రామ ప్రజలు అధికసంఖ్యలో పాల్గొని నీటిబిందెలు, డప్పుచప్పుళ్లతో శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. గ్రామప్రజలు సుబిక్షంగా ఉండాలని దుర్గామాతను వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, సర్పంచ్ సేగ్యం సురేఖ, సురేందర్, మండల కోఆప్షన్ సభ్యుడు అంకుస్, ఎంపిటిసి గొపమ్మ, మల్లయ్య, కొమరయ్య, వెంకన్న, రాజలింగం, రామలింగం, సమ్మిరెడ్డి, సతీష్, అశోక్, జంపయ్య తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ కార్యకర్తలే నాబలం, బలగం : ఎమ్మెల్యే రెడ్యానాయక్

**నర్సింహులపేట, మే 26, ప్రభాతవార్త**



డోర్నకల్ నియోజకవర్గంలోని ప్రజలు,కార్యకర్తలే నా బలం, బలగాం అని స్థానిక ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు.శుక్రవారం మండలంలోని పెద్దనాగారంనకు చెందిన భారాస మండల నాయకులు డాక్టర్ సర్వర్‌పాష ఆనారోగ్యంతో ఖమ్మం అస్పత్రిలో చికిత్స పొందుతుండటంతో పరామర్శించి ఆరోగ్య క్షేమ వివరాలు తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మేన్ గుడిపుడి నవీన్, భారాజ జిల్లా నాయకులు మహేందర్‌రెడ్డి, అచ్యుతరావు, దామోదర్‌రెడ్డి,డాక్టర్ రవికుమార్,రఫీ తదితరులు పాల్గొన్నారు.

## బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

**నర్సింహులపేట, మే 26, ప్రభాతవార్త**

బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం అని భారస మండల పార్టీ అధ్యక్షులు మైదం దేవెందర్ అన్నారు. శుక్రవారం మండలం లోని కొమ్ములవంచ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూమండలంలో పలు అభివృద్ధి పనులను ఈ నెల 29నుండి జూన్ 7వ తేది వరకు స్థానిక ఎమ్మెల్యే రెడ్యానాయక్,ఎంపి మాలోతు కవిత,నియోజకవర్గ యువజన నాయకులు రవిచంద్రలు ప్రారంభ కార్యక్రమాలకు విచ్చేయనున్నారని,ఈ కార్యక్రమాలకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గోని విజయవంతం చేయాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

## జడ్పీ చైర్మన్ దళితులకు క్షమాపణ చెప్పాలి

**మంథని - ప్రభాతవార్త**

దళితులను కించపరిచే విధంగా జడ్పీ చైర్మన్ పుట్ట మదు అంబేద్కర్ నగర్‌లో సమావేశంలో మాదిగలు అంటు పదేపదే సంభోదిస్తూ మాట్లాడి దళితుల మనోబావాలను దెబ్బతీసిన జడ్పీ చైర్మన్ దళితులు క్షమాపణలు చెప్పాలని దళిత న్యాయవాది ఆర్ల నాగరాజు డిమాండ్ చేశారు.

## కబడ్డీలో సిఎం కఫ్ జిల్లా విజేత 'మండల జట్టు'

**నెల్లికుదురు, మే 26, ప్రభాతవార్త**



ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన సిఎం కఫ్ క్రీడాపోటీల్లో నెల్లికుదురు మండల నుండి జిల్లా స్థాయిలోని ఆటలకు నెల్లికుదురు మండలం నుండి పాల్గొన్న కబడ్డీ క్రీడాజట్టు మహాబూబాబాద్ జిల్లా విజేతగా నిలిచినట్లు స్థానిక ఎంపిడిఓ శేషాద్రీ తెలిపారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ....మండలానికి చెందిన క్రీడాకారులకు కబడ్డీలో మంచి ప్రతిభ కనపర్చి విజేతగా నిలువడం మండలానికే గర్వకారణమన్నారు.ఈ సందర్భంగా క్రీడాకారులను, వ్యాయామ ఉపాద్యాయులను అభినందించారు.ఈకార్యక్రమంలో ఎంపిఓ పార్ధసారధి,రూపేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు పరిహారం చెక్కుల పంపిణి

**గూడూరు, మే 26, ప్రభాతవార్త**



మండలంలో అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నుండి విడుదలైన పరిహారం చెక్కులను మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ శుక్రవారం పంపిణి చేసారు. ఈమేరకు గూడూరు శివారు వడ్డెరగూడెంలోని రైతువేదిక భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన లాంఛనంగా కొంతమంది రైతులకు చెక్కులు అందజేసారు. మండలంలోని ఏడు గ్రామాలకు చెందిన రైతులు యాసంగి పంటగా సాగు చేసిన మక్కజొన్న, మిరప, ఇతర కూరగాయల పంటలను అకాల వర్షాలకు నష్టపోయారు. వ్యవసాయశాఖ, ఉద్యానవనశాఖ అధికారులు నష్టపోయిన పంటల సర్వే జరిపి ప్రభుత్వానికి నివేదిక అందజేసిన క్రమంలో 591 మంది రైతులకు రూ.38.44 లక్షల పంట నష్టపరిహారం కింద మంజూరు కాగా సంబంధిత రైతులకు చెక్కుల పంపిణి కార్యక్రమానికి శుక్రవారం నుండి శ్రీకారం చుట్టారు. రైతువేదిక భవనంలో నిర్వహించిన చెక్కుల పంపిణి కార్యక్రమంలో ఎంపిపి బానోతు సుజాత, బిఆర్ఎస్‌పార్టీ రాష్ట్ర నాయకుడు బీరవెల్లి భరత్‌కుమార్‌రెడ్డి, ఎడిఎ లక్ష్మీనారాయణ, ఎంపిడిఓ రోజారాణి, పలువురు ఎంపిటిసి సభ్యులు, సర్పంచ్‌లు, మండల బిఆర్ఎస్‌పార్టీ నాయకులు, వ్యవసాయశాఖ అధికారులు పాల్గొన్నారు.

## నేడు కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణి

**గూడూరు, మే 26, ప్రభాతవార్త**

గూడూరు తహసిల్ కార్యాలయ ప్రాంగణంలో ఈనెల 27న కళ్యాణలక్ష్మి లబ్దిదారులకు చెక్కుల పంపిణి కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తహసిల్దార్ అశోక్‌కుమార్ తెలిపారు. కార్యాలయ ప్రాంగణంలో ఆరోజు ఉదయం 10 గంటలకు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ చేతుల మీదుగా కళ్యాణలక్ష్మి చెక్కులను లబ్దిదారులకు పంపిణి చేయడం జరుగుతుందని, సంబంధిత గ్రామాల లబ్దిదారులు, ప్రజాప్రతినిధులు హాజరు కావాలని కోరారు.

## లింగాపురం గ్రామంలో మేరీలైఫ్-మేరా స్వచ్ఛ్‌పహార్




**చెన్నారావుపేట, మే 26, ప్రభాతవార్త**

మండలంలోని లింగాపురం గ్రామంలోని అంగన్వాడీ సెంటర్లలో మేరీలైఫ్- మేరా స్వచ్ఛ్ పహార్ కార్యక్రమం సర్పంచ్ తప్పెట రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్వైజర్ రాధ మాట్లాడుతూ నీటిని పొదుపుగా వాడుకోవాలని వృదాగా పోకుండా ఇంకుడు గుంతల ద్వారా భూగర్భ జలాలను పెంచుకోవచ్చని అలాగే పర్యావరణ పరిరక్షణ కోసం ప్లాస్టిక్ నివారణ చేయాలని పురుగు మందులు లేకుండా పెరటి తోటల పెంపకం ద్వారా కూరగాయలు పండ్లు, పండ్లు తీసుకోవాలని, చిరుధాన్యాలు తినడం వల్ల ఆరోగ్యకరంగా ఉండవచ్చని అన్నారు. అంగన్వాడీ సెంటర్‌లో గల చిన్న పిల్లలకు అన్నప్రాసన చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీలు ఊర్మిళ, హేమలత, ఆయాలు, శారద, తేజ, ఆశా వర్కర్ అరుణ, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీ చైర్మన్‌ను కలిసిన డీఎస్పీ

**ములుగు, మే 26, ప్రభాతవార్త :**



ఇటీవల నూతనంగా ములుగు డీఎస్పీగా పదవీ బాధ్యతలు చేపట్టిన రవీందర్ శుక్రవారం ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్‌కు పుష్పగుచ్ఛం అందజేయగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలతో స్నేహపూర్వకంగా సంబంధాలు నెలకొల్పి ప్రజలకు ఉత్తమ సేవలందించాలని, ప్రభుత్వ ఆశయాలు అమలయ్యే దిశగా అడుగులు వేయాలన్నారు.

## బిఆర్ఎస్ ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**నర్సంపేట, మే 26, ప్రభాతవార్త**



బిఆర్ఎస్ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని వరంగల్ జిల్లా యువ మోర్చా ప్రధాన కార్యదర్శి పెంచాల సతీష్ అన్నారు. శుక్రవారం నర్సంపేట ఇంచార్జి ముఖ్య అతిథిగా విచ్చేసి భారతీయ జనతా పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న బూత్ స్వశక్తి కిరణ్ అభియాన్ విషయమై చర్చించి నియోజకవర్గ కన్వీనర్ వడ్డెపెల్లి నరసింహరాములు, పట్టణ అధ్యక్షులు బాల్నె జగన్ నుండి బూత్ స్వశక్తి కిరణ్ అభియాన్ కార్యక్రమ వివరాలు తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బిఆర్ఎస్ పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలు రైతుల పట్ల నిర్లక్ష్య వైఖరి నిరుద్యోగ యువత పట్ల చిన్న చూపు అన్ని రంగాలలో విఫలమై ప్రజీ వ్యతిరేక విధానాలు జిల్లాకి చెందిన అసమర్ధత మంత్రి, ఎమ్మెల్యేలు, కౌన్సిలర్లు, విధానలు, జిల్లాకి చెందిన అసమర్ధత మంత్రి, ఎమ్మెల్యే, కౌన్సిలర్లు విధానాలపై పలు తీర్మానాలు ప్రవేశపెట్టారు. ఈ కార్యక్రమంలో మల్యాల సాంబమూర్తి, గూడూరు సందీప్, పంజాల రాము, గుంటి వీరప్రకాష్, దుగ్యాల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్ళాలి



**నెక్కొండ, మే 26, ప్రభాతవార్త**

భారతదేశంలోని పేద ప్రజల సంక్షేమం కోసం ప్రధాన మంత్రి నరేంద్రమోదీ పాలన సాగించి తొమ్మిది సంవత్సరాలు విజయవంతం పూర్తి చేసుకున్నారని బిజెపి రాష్ట్ర నాయకులు నెక్కొండ మాజీ ఎంపిపి గటిక అజయ్‌కుమార్ అన్నారు. వుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ పరిపాలనపై ప్రజలను భాగస్వాములను చేయుటకు ఈ నెల 30 నుంచి జూన్ 30 వరకు మహాజన సంపర్క్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. మోదీ ఘనత, అభివృద్ధి పలు అంశాలపై ప్రచారం బూత్ స్థాయిలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి నియోజకవర్గంలో ఐదు వేల మందితో సమావేశాన్ని ఏర్పాటు చేసి కేంద్ర ప్రభుత్వం పథకాల గురించి వివరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సొంటిరెడ్డి వేణుగోపాల్‌రెడ్డి, కాసు మల్లికార్జున్‌రెడ్డి, కక్కెర్ల అనిల్, పులి ప్రసాద్, లైశెట్టి వినయ్, గోపగాని శ్రీకాంత్, దేవబోయిన వినోద్, సుదనపు సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## రసాయన ఎరువుల వాడకం తగ్గించాలి



**కేసముద్రం, మే 26, ప్రభాతవార్త**

రైతులు తమ వ్యవసాయ సాగులో పచ్చిరొట్ట ఎరువులను విస్తృతంగా వాడి రసాయన ఎరువుల వాడకం తగ్గించాలని, తద్వారా భూసారాన్ని పెంచుకోవాలని ఎంపిపి ఓలం చంద్రమోహన్, జెడ్పీటీసి రావుల శ్రీనాథ్‌రెడ్డిలు కోరారు. కేసము ద్రం రైతు వేదిక భవనంలో శుక్రవారం నిర్వహించిన ప్రభుత్వం సబ్సిడీపై అందిస్తున్న పచ్చిరొట్ట ఎరువులైన జీలుగ, జనుము, పిల్లిపెసర విత్తనాల పంపిణి కార్యక్రమాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. రైతుల సౌకర్యం కొరకు పచ్చిరొట్ట ఎరువులను 65శాతం సబ్సిడీపై ఆగ్రోసేవా కేంద్రాల ద్వారా అందిస్తున్నారన్నారు. కేసముద్రం, ఇనుగుర్తి మండలాలకు కలిపి 899 క్వింటాళ్ల జీలుగ, 40 క్వింటాళ్ల జనుము, 10 క్వింటాళ్ల పిల్లిపెసర విత్తనాలు అందుబాటులో ఉన్నాయన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ పంపిణి కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ నీలం సుహాసినిదుర్గేష్, వ్యవసాయాధికారి వెంకన్న, మార్కెట్ డైరెక్టర్ కూన భద్రాద్రి, ఎఇఓలు రాజేందర్, మురళి, రైతుబంధు కోఆర్డినేటర్ భద్రునాయక్ పాల్గొన్నారు.

## వివోఎల డిమాండ్లపై ప్రభుత్వ నిర్లక్ష్యం




**గూడూరు, మే 26, ప్రభాతవార్త**

తమను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనాలు అమలు చేయాలన్న డిమాండ్‌తో సిఐటియు ఆధ్వర్యంలో ఐకెపి వివోఎలు రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన నిరవధిక సమ్మె 40వరోజుకు చేరినప్పటికీ ప్రభుత్వం ఎంతమాత్రం స్పందించడం లేదని, పూర్తి నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తున్నదని ఆ సంస్థ జిల్లా కార్యదర్శి ఉపేందర్ ఆరోపించారు. గూడూరులో ఐకెపి వివోఎలు నిర్వహిస్తున్న సమ్మె శిబిరాన్ని శుక్రవారం ఆయన సందర్శించి మాట్లాడారు. ఇప్పటికైనా వివోఎలను చర్చలకు పిలిచి మాట్లాడాలని, డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. లేని తీరుకు ఈనెల 29న హైదరాబాద్‌లో మహాధర్నా నిర్వహిస్తామని అన్నారు. శుక్రవారం నాటి శిబిరంలో వివోఎల సంఘం మండల నాయకులు పాల్గొన్నారు.

## అజ్మీర్ దర్గాను సందర్శించుకున్న జెడ్పీ కోప్ కాసిం

**గూడూరు, మే 26, ప్రభాతవార్త**

గూడూరు మండలానికి చెందిన జెడ్పీ కోప్షన్ సభ్యుడు, మాజీ జెడ్పీటీసి సభ్యుడు ఎండి కాసిం రాజస్థాన్ రాష్ట్రంలోని అజ్మీర్ జిల్లాలో అజ్మీర్ దర్గాను శుక్రవారం కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దర్గా ఖ్వాజాబాబాకు పూలు, చందనం సమర్పించుకొని ప్రత్యేక ప్రార్థనలు చేసారు. తమ ప్రాంత ప్రజలు పాడి పంటలతో, సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకున్నట్లు ఆయన తెలిపారు. కాసిం వెంట ఆయన కుటుంబ సభ్యులతో పాటు ఊట్ల సర్పంచ్ సపావట్ రాజు, రవి తదితరులు దర్గాను సందర్శించుకున్న వారిలో ఉన్నారు.



# అధైర్యపడొద్దు.. అండగా ఉంటా..

### రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖమంత్రి దయాకర్‌రావు



**తొర్రూరు రూరల్, మే 26, ప్రభాతవార్త** ఆపద సమయాల్లో బిఆర్ఎస్ కార్యకర్తలకు అండగా ఉంటామని ఎవరు అధైర్యపడొద్దని రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తెలిపారు. శుక్రవారం డివిజన్‌కేంద్రంలోని సాయినగర్‌కు చెందిన చిల్లా వెంకటేష్, సువర్ణల దంపతుల పెద్దకుమారుడు చిల్లా రోహిత్, చర్చి బజార్‌కు చెందిన అల్లం శ్యాం ఇటీవల మృతిచెందగా ఘటన వివరాలను అడిగి తెలుసుకొని వారి కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. అనుకొని సంఘటనలు అన్ని కుటుంబాల్లో జరుగుతాయని వాటికి కలతచెందకుండా ధైర్యంగా ముందుకు సాగాలని తెలిపారు. మంత్రి వెంట ఎంపిపి తూర్పాటి చిన్నఅంజయ్య, మున్సిపల్ ఛైర్మన్ మంగళపల్లి రాంచంద్రయ్య, జెడ్పిఫ్లొర్‌లీడర్ మంగళపల్లి శ్రీనివాస్, మండల అభివృద్ధికమిటీ ఛైర్మన్ పొనుగోటి సోమేశ్వర్‌రావు, ఏఎంసి డైరెక్టర్ అల్లం అర్జున్‌రాజ్, కౌన్సిలర్ తూర్పాటి సంగీతరవి, కోఆప్షన్ సభ్యుడు జలీల్, 8వ వార్డు అధ్యక్షుడు కిన్నెర పాండు, నాయకులు శ్రీనివాస్‌గౌడ్, సురేష్, కృష్ణ తదితరులు ఉన్నారు.

# కమ్యునిస్టుల సపోర్టు లేకుంటే బీఆర్ఎస్‌కే నష్టం

### సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు



**జనగామ టౌన్, మే26 ప్రభాతవార్త :** నేటి రాజకీయ పరిస్థితుల్లో కమ్యునిస్టుల సపోర్ట్ లేకుంటే బీఆర్ఎస్ పార్టీకే తీవ్ర నష్టమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం జనగామలోని గబ్బెట గోపాల్‌రెడ్డి భవన్‌లో సీపీఐ జిల్లా సమితి సమావేశం జువారి రమేష్ అధ్యక్షతన జరగగా ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశంలో బీజేపీ మత రాజకీయాలతో ప్రజలను చీల్చి రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూస్తున్న తరుణంలో బీజేపీ వ్యతిరేక లౌకికవాద శక్తులన్నీ ఏకమైతేనే సాధ్యమవుతుందని అందులో కమ్యునిస్టులు ముందుంటారని బీజేపీని భూస్థాపితం చేయడానికి కమ్యునిస్టులు ముందుంటారని శ్రీనివాసరావు అన్నారు. బీఆర్ఎస్ పార్టీ బీజేపీ వ్యతిరేక శక్తులతో కలిసి వ్యవహరించాలని సూచించారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్‌పార్టీకి ప్రజల్లో కొంత వ్యతిరేకత, సంక్షేమ పథకాలు అమలులో అసంతృప్తి వంటి అనేక సమస్యలు ప్రభుత్వానికి ఇబ్బందులుగా తయారైనవని, ఈ తరుణంలో వారు రాజకీయంగా లౌకిక వాద శక్తులతో, ప్రధానంగా కమ్యునిస్లుతో కలిసి ఉంటేనే బీఆర్ఎస్‌పార్టీకి లాబం జరుగుతుందని, బీజేపీని ఓడించడం సాధ్యమవుతుందని తెలిపారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే సిహెచ్.రాజారెడ్డి ప్రజాపోరుయాత్ర చివరి బహిరంగ సభ జూన్ 4వ తేదీన కొత్తగూడెంలోజరుగుతందని, సభకు జనగామ జిల్లానుంచి భారీగా కార్యకర్తలు తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాతూరు సుగుణమ్మ, ఆకుల శ్రీనివాస్, సాయన్న, మంగళంపల్లిజనార్ధన్, యాదగిరి, సదానందం, చింతకింది అరుణ, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ ఫలాలు మారుమూల గిరిజనులకు అందించడమే కేసీఆర్ లక్ష్యం

### శతాబ్దిలో అభివృద్ధి చెందని తెలంగాణ, దశాబ్దంలో అభివృద్దైంది

### టిహబ్ డయోగ్నొస్టిక్ సెంటర్ ప్రారంభోత్సవంలో మంత్రి సత్యవతి రాథోడ్

**ఏటూర్‌నాగారం, మే 26, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని సామాజిక వైద్యశాల ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన తెలంగాణ రోగ నిర్ధారణ పరీక్షా కేంద్రాన్ని శుక్రవారం గిరిజనుల సంక్షేమశాఖ మరియు మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్ ,ములుగు ఎమ్మెల్యే సీతక్క, జెడ్పి ఛైర్మన్ కుసుమ జగదీష్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ తెలంగాణలోని మారుమూల గిరిజనులకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందిచడమే సీఎం కేసీఆర్ లక్ష్యమని అన్నారు. తెలంగాణలోని ప్రతి కుటుంబానికి ఏదో ఒక రూపకంగా సంక్షేమ ఫలాలు అందాయని ఈ సందర్భంగా ఆమె అన్నారు. శతాబ్దిలో అభివృద్ధి చెందని తెలంగాణ దశాబ్దిలో అబివృద్ధి చెందిందని ఆమె కొనియాడారు. మారుమూల గిరిజన ప్రాంతమైన ఏటూర్‌నాగారంలో టిహబ్ డయాగ్నొస్టిక్ సెంటర్‌ను ప్రారంభించడం సంతోషమన్నారు దీంతో ఈ ప్రాంత ప్రజలకు అన్ని రకాల రోగ నిర్ధారణ పరీక్షలు ఉచితంగా అందించడం జరుగుతుందని అన్నారు. ఈ పరీక్షలతో వైద్య చికిత్స శులభతరం అవుతుందన్నారు. ఈ డయాగ్నొస్టిక్ సెంటర్‌లో 57 రకాల ఉచిత పరీక్షలు నిర్వహిస్తారని అన్నారు. ఈ పరీక్షా కేంద్రాన్ని ప్రజలు సధ్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ ప్రాంతంలో రూ. 104 కోట్లతో రోడ్ల నిర్మాణ పనులు జరిగాయని, రెండవ విడతగొర్రెల పంపిణీ కార్యక్రమం మరియు సొంత ఇంటి స్థలం ఉన్న వారికి 3వేల ఇళ్లకు సంబంధించి విధి విధానాలను ప్రభుత్వం రూపొందిస్తుందన్నారు.

రాష్టంలో మరో 1100 మందికి దళిత బంధు రాబోతుందన్నారు. గిరిజనులకు ఫెండింగ్‌లో ఉన్న కార్పొరేషన్ లోన్‌లు, ఎకనామికల్ సపోర్టు స్కీమ్‌లు రూ. 140 కోట్లు పాత బకాయిలను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. మరో రూ. 100 కోట్లు ఈ సంవత్సరానికి ప్రతిపాదనలు పంపామన్నారు. మన ఊరు మన బడి కార్యక్రమం ద్వారా పాఠశాలలను కార్పొరేట్‌కు దీటుగా సుందరీకరిస్తున్నామని తెలిపారు. ములుగు జిల్లాను అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని కంకణ బద్దులుగా పని చేస్తున్నామని అన్నారు. వచ్చే నెల 2వ తేదీ నుంచి జరగబోయే దశాబ్ది ఉత్సవాలను గొప్పగా నిర్వహించాలని నిర్ణయించామన్నారు. రాబోయే సమ్మక్క, సారలమ్మ జాతరకు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కేసీఆర్ నాయకత్వంలో రూ. 450 కోట్లు మంజూరు చేసి అభివృద్ధితో పాటు సమర్ధవంతంగా జాతర నిర్వహించబోతున్నామని అన్నారు. జాతర నిర్వహణపరై సమగ్ర నివేధికను అందించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గిరిజన సహకార సంస్థ ఛైర్మన్ రమావత్ వాల్యా నాయక్, రామచంద్ర నాయక్, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ గోవింద నాయక్, ములుగు జిల్లా అడిషనల్ కలెక్టర్ ఇలా త్రిపాటి, ఆర్డీఓ రమాదేవి, జెడ్పిసీఈఓ ప్రసూనారాణి, ఐటిడిఏ పీఓ అంకిత్, ములుగు జిల్లా ఎస్పీ గౌష్ ఆలం, ఓఎస్‌డి అశోక్ కుమార్, ఏఎస్పీ సంకీర్త్, టిడబ్ల్యూ ఇఇ హేమలత, జెడ్పి వైస్ చైర్ పర్సన్ బడే నాజజ్యోతి, జెడ్పి కో ఆప్షన్ సభ్యురాలు వలియాబి సలీం, డిఎంఅండ్ హెచ్ఓ డా. అప్పయ్య, సామాజిక వైద్యశాల సూపరిండెంట్ సురేష్ కుమార్, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్, సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, గండేపల్లి నర్సయ్య, వైస్ ఎంపీపి తుమ్మ సంజీవరెడ్డి, జీల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఖాజా పాషా, ఎంపీటీసీలు అల్లి సుమలత శ్రీనివాస్, కుమ్మరి స్వప్న చంద్రబాబు, జాడి భోజారావు, భట్టు రమేష్, కిరణ్, బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.









# మా ఇంటి బిడ్డ అంటున్న తూర్పు ప్రజలే నా కుటుంబం

### రాజకీయంగా ఊపిరి పోసిన కార్యకర్తలకు అండగా ఉంటా

### నాజీవితం కేసిఆర్ కోసం బిఆర్ఎస్ జెండా కోసమే

### ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

### ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్సీలు

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:** వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 40, 41, 42వ డివిజన్లలో వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆధ్వర్యంలో కార్పొరేటర్లు మరుపల్ల రవి, పోశాల పద్మ, గుండు చందన అధ్యక్షతన ఆత్మీయ సమ్మేళనంలో భాగంగా శుక్రవారం మహంకాళి దేవాలయ ప్రాంగణం వేదికగా ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా మాజీ మంత్రులు ప్రస్తుత ఎమ్మెల్సీలు బస్వరాజు సారయ్య, కండియం శ్రీహరి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలలో నిరుపేదలైన కార్యకర్తలకు మొదటి ప్రాధాన్యత కలిపిస్తామని తెలంగాణ రాష్ట్రం సాధించిన మొదటి సారి ఎన్నికల్లో 63 సీట్లు సాధించాం, తరువాత 88, ఈ సారి 100 స్థానాలకు పైగా గెలుస్తామని అన్ని డివిజన్లలో భారీ మెజారిటీ ఇచ్చి కేసిఆర్‌కు తూర్పు నియోజకవర్గాన్ని బహుమతిగా ఇద్దామన్నారు. ప్రభుత్వ పథకాలు డబల్ బెడ్ రూమ్స్, గృహాలక్ష్మి ద్వారా 3 లక్షలు, దళితబందు ఇతర పథకాలన్ని పారద్శకంగా పేద ప్రజలకు అందస్తున్నామని గతంలో కాంగ్రెస్ ఇండ్ల కోసం 75వేలు అట్లా ఇచ్చి అందులో ఎన్నో పైరవీలు చేసి సగం వేళ్లే మింగేవాళ్లని అలాగే ఆసరా, ఒంటరి మహిళలకు 2016 రూపాయలు పెన్షన్, వికలాంగులకు 3016 అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కేసిఆర్ అన్నారు. ఈ నియోజకవర్గంలో సిఎంఆర్ఎస్, లెటర్ ఆఫ్ క్రిడిట్ ద్వారా కోట్ల రూపాయలు వైద్యం చేయించుకోలేని పేదలకు అందించామని రాష్ట్రంలో రైతులకు బ్రహ్మాండమైన పథకాలు అమలు చేస్తున్న కేసిఆర్ ఈ నగరంలో కిలో వరంగల్ దేశాయిపేట, ఉర్సులో రైతులు ఉన్నారు. వారికి రైతుబంధు, రైతుబీమా అందిస్తూ బాసటగా నిలస్తున్నారు. ఆనాడు తెలంగాణ తెచ్చుడో కేసిఆర్ సచ్చుడో అనే నినాదంతో కేసిఆర్ కష్టపడి పోరాడి ఆ పోరాట పటిమను అంది పుచ్చుకొని ఉద్యమం చేసి తెలంగాణ సాధించుకున్నామని అన్నారు. గతంలో కార్మికులకు ద్రోహం చేసే విధంగా కాంగ్రెస్ పార్టీ ఆజాంజాహి మిల్లును అమ్ముకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుపేదల కోసం కేసిఆర్ మెగా టెక్స్‌టైల్ పార్కు ఏర్పాటు చేసి ప్రజలకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారని ఇప్పటికి రెండు కంపెనీలు నడుస్తున్నాయని కుటుంబాలు ఆర్ధికాభివృద్ధి చెందడానికి ఆ లక్ష్యంతో పని చేస్తున్నామని ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా... మిలో ఒకడిగా పని చేస్తూ మీకు చేదోడు వాడోడుగా ఉంటూ మీ ఇంటి బిడ్డగా ఆదరిస్తున్న మీదకు ధన్యవాదాలు తెలియజేశారు. అంతేకాకుండా జీవో 58, 59 నిరుపేద గుడిసేవాసులకు పట్టాలు అందిస్తున్నామని నాపై చాలా మందికి కడుపు మంటతో ఉన్నారని చిన్న వయసులో ఇంత ఎత్తుకు ఎదిగి ప్రజలకు అద్భుత సేవ చేస్తే ఓర్వలేక కొదరు దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేకనే ఇతర పార్టీ నాయకులు చిల్లర ఆరోపణలు చేస్తున్నారని వారిని తిప్ప కొట్టే బాధ్యత మనదేనని ప్రజలు చైతన్యవంతులుగా మారి మన పార్టీకి మరిన్ని విసయాలు సాధించే విధంగా సిద్దం కావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, ఛైర్మన్లు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.